ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 12, ఏప్రిల్ 2026 16 పేజీలు




# అభివృద్ధే మా అజెండా..

రాజకీయాలకు తావులేదు

మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం

పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్




# అభివృద్ధి బాటలో సత్తుపల్లి మున్సిపాలిటీ

ప్రజలకు...పారదర్శక పాలన


కులమతాలకతీతంగాఅభివృద్ధి

పరుగులు తీస్తున్న ప్రజాహితపనులు

సత్తుపల్లి నగర పాలనలో "రెహనాకమల్ పాషా" మార్క్

సత్తుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త






# అఖిల భారత కిసాన్ సభ 90 ఏళ్ల ప్రయాణం..

## చైతన్యం, పోరాటం, త్యాగాల సుదీర్ఘ చరిత్ర..

## రైతు సంఘం నాయకులు చెల్పూరి రాము,

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము శనివారం ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న రాము మాట్లాడుతూ ఏప్రిల్ 11, 2026. భారతీయ రైతాంగ చరిత్రలో ఇదొక సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని, దేశంలోని రైతులను ఒకే తాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న 'అఖిల భారత కిసాన్ సభ' (తి.రీలీ) నేటితో 90 వసంతాలను పూర్తి చేసుకుంటోందన్నారు. 1936లో లక్నో వీధుల్లో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ సంస్థ, నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారి మహా వృక్షంలా విస్తరించిందని, ఈ సందర్భంగా కిసాన్ సభ పుట్టుకకు దారితీసిన పరిస్థితులు, దాని వీరోచిత పోరాటాలు, సామాజిక మార్పులో అది పోషించిన పాత్రను ఒకసారి గుర్తు చేసుకుందామన్నారు. కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదు.. అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనం... 1757 ప్లాసీ యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో పాగా వేయడంతోనే మన వ్యవసాయ రంగం పతనం ప్రారంభమైంది. బ్రిటిష్ వారు మన వస్త్ర పరిశ్రమను క్రూరంగా దెబ్బతీశారు. భారతీయ ఉత్పత్తులపై భారీ పన్నులు విధించి, ఇంగ్లాండ్ నుండి వచ్చే యంత్ర తయారీ వస్తువులకు ద్వారాలు తెరిచారు. ఫలితంగా కోట్లాది మంది చేతివృత్తుల వారు నిరుద్యోగులై తిరిగి వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చింది. మొఘల్ కాలంలో పంటలో మూడో వంతు మాత్రమే శిస్తు ఉండేది. కానీ బ్రిటిష్ వారు జమీందారీ వ్యవస్థను తెచ్చి దానిని రెట్టింపు చేశారు. 1895లో 61 శాతంగా ఉన్న శిస్తు, 1921 నాటికి 73 శాతానికి చేరింది. 1770లో బెంగాల్‌లో వచ్చిన కరువులో దాదాపు కోటి మంది చనిపోయారు. జనాల్ని ఆదుకోవాల్సిన బ్రిటిష్ ప్రభుత్వం శిస్తు వసూలును ఆపకపోగా, మరింత కఠినంగా వ్యవహరించింది. ఈ దుర్భర పరిస్థితులే రైతాంగంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆవేశాన్ని పెంచాయి. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడానికి ఒక వేదిక కావాలని వామపక్ష నాయకులు, సోషలిస్టులు నిర్ణయించారు. 1936 జనవరిలో మీరట్‌లో జరిగిన సమావేశం దీనికి బీజం వేసింది. చివరగా ఏప్రిల్ 11, 1936న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది. మొదటి అధ్యక్షుడు స్వామి సహజానంద సరస్వతి (బీహార్ రైతు నాయకుడు), ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.జి. రంగ (ఆంధ్రప్రదేశ్ నుండి). ఈ సదస్సులో నెహ్రూ వంటి నాయకులు హాజరయ్యారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయడమే తమ అంతిమ లక్ష్యమని కిసాన్ సభ ప్రకటించింది.

కిసాన్ సభ చరిత్ర అంతా త్యాగాలమయం. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఈ సంస్థ నేతృత్వంలో జరిగిన కొన్ని కీలక పోరాటాలు ఇక్కడ ఉన్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (19461951) ఇది ప్రపంచ రైతాంగ ఉద్యమాల్లోనే ఒక అద్భుతం. నిజాం నవాబు, అతని సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితంగా పోరాడారు. దాదాపు 3000 గ్రామాల్లో రైతుల రాజ్యం (గ్రామ స్వరాజ్యం) ఏర్పడింది. 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచారు అని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మందికి పైగా అమరులయ్యారు. ఇది భారతదేశంలో భూసంస్కరణలకు ప్రధాన ప్రేరణగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో కారుపాకల వెంకటేశ్వర్లు. సప్పి శ్రీనివాస్,ఆరేలి ఓదేలు,సప్పి కొమరయ్య,సప్పి రాజయ్య, సప్పి రాములు, ఆరెల్లి కృష్ణ, మొగిలి పాక కుమారస్వామి, రాజమల్లు, సారయ్య, సప్పి కిరణ్, రాజు, తిరుపతి, సాగర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



### కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరుడు,

### బాలికా విద్యకు పునాదులు వేసిన అగ్రగణ్యుడు "పూలే"...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

సంఘసంస్కర్త, విద్యా విప్లవ నాంది,కులరహిత సమాజ నిర్మాణానికి పోరాటం చేసిన నవభారత మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో ఉన్న అంటరానితనం నిర్మూలనకు, వితంతు పునర్వివాహలను ప్రోత్సాహిస్తూ, స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంఘసంస్కర్తలలో అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని అన్నారు.ఈ సందర్భంగా సహోపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజ్ ని నెలకొల్పి, బాలికల విద్య కోసం మహారాష్ట్రలోని పూణేలో మొదటిసారిగా పాఠశాలను ప్రారంభించారు. నేటి యువత ఆ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొనిసామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని, పరిశోధన, ఆవిష్కరణ పట్ల పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, వనజ,జ్యోతి, లక్ష్మి, పద్మ, శైలజ, త్రివేణి, వైశాలి, తిరుమల, స్వరూప, శ్రీనివాస్, ప్రభాకర్, సమ్మయ్య, ప్రకాష్, వరదరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




### ఏప్రిల్ 19న,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష...

కమలాపూర్; ప్రభాత వార్త.

తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష 20262027 విద్యా సంవత్సరంనకు గాను ఏప్రిల్ 19, 2026 ఆదివారం తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు నిర్వహించబడును.పరీక్ష వివరాలు: 6వ తరగతికి సంబంధించిన పరీక్ష ఉదయం 10:00 నుండి 12:00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి సంబంధించిన పరీక్ష మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు ఉంటుందని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ""Telanganams.cgg.govt.in"" వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. పరీక్షలో 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి, సమాధానములను ఓఎంఆర్ షీట్ పై గుర్తించవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులు పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు నీటి సీసా మినహా మరి ఇతర సామాగ్రిని పరీక్ష హాల్లోనికి తీసుకురావడానికి అనుమతించబడరు. నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోనేలా చూసుకోగలరని ప్రిన్సిపాల్ అనిత సూచించారు.

### అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ మొలుగు ప్రణీత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మకుంట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని పద్మశాలివాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం మున్సిపల్ కౌన్సిలర్ మొలుగు ప్రణీత సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం తల్లికి పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు.అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న ఆహారాన్ని తీసుకోవాలని మీరు మీ పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.



### ఎన్నమాల స్మైలీ కి ఘన సన్మానం ఉత్తమ మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచినందుకు జ్ఞాపిక అందజేత

### అభినందించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు

కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన ఎన్నమాల శ్యాంసుందర్ ప్రనూష దంప తుల కుమార్తె స్మైలీ కి శనివారం శాలువా కప్పి ఘనంగా



సత్కరించారు.ఖమ్మం జ్యో తిబాపూలే ప్రాంగణం లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవం, విగ్రహ ప్రతిష్ట జరిపి 10 వసంతాలు పూర్తి అయి న సందర్భంగా నిర్వహించిన దశమ వార్షి కోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు ఘ నంగా సత్కరించారు.పదో తరగతిలో స్మైలీ 557 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచినందుకు నిర్వాహకులు స్మైలీని తల్లిదండ్రులు శ్యాంసుందర్,ప్ర నూష, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.దీంతో స్మైలీని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కామేపల్లి, గోపాలపురం కాలనీవాసులు అభినందించారు.సాధించిన ఉత్తమ ఉత్తీర్ణతను వారు ప్రశంసించడం జరిగింది.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు

కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో శనివారం కాంగ్రెస్ బొబ్బల ఉపేందర్ మాధవి ల రెండవ కూతురు ప్రియాంక వివాహం జరుగగా



నాయకులు వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ బానోత్ దేవల నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య హాజరై పెళ్లికూతురుని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గిద్ద వారి గూడెం సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు మహిళా నాయకురాలు వీసాల ఛాయాదేవి మాజీ సర్పంచ్ కృష్ణ సొసైటీ మాజీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ అడపా పుల్లారావు గిరిజన సంఘం నాయకుడు అజ్మీర వీరన్న గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

### పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి

### -- వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్డులో మహాత్మా జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ సమాజంలో విద్య సమాన హక్కు అని, కులాలకు, మతాలకు అతీతంగా విద్య అందరికి అందివ్వాలని నినాదించిన మహనీయులు పూలే అని, అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా పని చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని, ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో, పూలే విద్యాలయాల్లో తీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు. పూలే విగ్రహ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించడానికి వారిలో చైతన్యం కలిగించిన మహనీయుడు పూలే అని, మానవ హక్కుల సాధన కోసం అణిచివేతకు గురవుతున్న జాతుల పక్షాన నిలబడి నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు.

# 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

**రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు**

**నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు::**

**జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (టీఎస్పీడీఎస్) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరి ంచారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలిం చేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచాం ˊదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.



## వృద్ధురాలిని మోసం చేసి దోపిడీ చేసిన నిందితుడు అరెస్ట్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*

వృద్ధురాలిని ఉచితంగా బియ్యం, గోధుమపిండి ఇస్తామని నమ్మబలికి బండిపై ఎక్కించుకొని దోపిడీకి పాల్పడిన ఘటనలో ఒక నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరొక నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈవిషయంపై బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 14 ఫిబ్రవరి 2026 సాయంత్రం ఇద్దరు వ్యక్తులు బూర్గంపహాడ్ వద్ద బండి మీద వచ్చి, కుక్కునూరు మండలం వేలేరు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలిని ఉచితంగా బియ్యం, గోధుమపిండిని ఇస్తామని చెప్పి మోసం చేసి బండిపై ఎక్కించుకున్నారని, అనంతరం జింకలగూడెం దాటిన తర్వాత ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెల్లి ఆమెను బెదిరించి, మెడలో ఉన్న బంగారం, వెండి పట్టీలు, రూ 3వేల నగదు, సెల్ ఫోన్ దోచుకుని అక్కడి నుండి పరారు కావడం జరిగిందన్నారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, పాల్వంచ సర్కింగ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో నిందితుడిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ కొండూరు మండలం ఏ కొండూరు తండాకు చెందిన బానావత్ మురళి నాయక్ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు బిళ్ళలు, చెవి దిద్దులు, వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈఘటనలో పాల్గొన్న మరో నిండితుడు కొప్పుల వెంకటేశ్వర్లు పరాలీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. అరెస్టు చేసిన నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. కొత్త వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## గంజాయి రవాణా చేస్తున్న నిందితుడు అరెస్ట్..

**2. 440 కిలోల గంజాయి స్వాధీనం ..**

**అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి ..**

**మాదకద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు ఎస్సై పోదిలి వెంకన్న**

*బోనకల్, ప్రభాతవార్త :*

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న నిందితుడను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా వైరా ఏసిపి సాదుల సారంగపాణి సలహాలు, సుచనలతో మధిర సీఐ దొంగరి మధు పర్యవేక్షణలో బోనకల్ ఎస్.ఐ పోధిల వెంకన్న ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శనివారం నిర్వహి ంచిన వాహన తనికి లో ఒక వ్యక్తిని అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం 2.10 గంటల సమయంలో బోనకల్ మండల కేంద్రంలో అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలోని కృష్ణ దేవాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా సంచరిస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు .విచారణలో నిందితుడు తన పేరు పోసాని రవిరాజు, విజయవాడ చిట్టి నగర్ అని తెలిపాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను మధ్యవర్తుల సమక్షంలో పరిశీలించగా అందులో 2.440 కిలోల గంజాయి (2 ప్యాకెట్లు) లభించాయి. గంజాయిని డిజిటల్ వెయింగ్ మెషీన్‌తో తూకం వేసి, పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అతని దగ్గర ఉన్నక మోటార్ సైకిల్, ఒక మొబైల్ ఫోన్, ఒక క్యారీ బ్యాగ్ సీజ్ చేశారు. విచారణలో నిందితుడు ఈ గంజాయిని కృష్ణ, రవీంద్ర, తమ్మిశెట్టి కిరణ్, ఒడిశా రాష్ట్రానికి చెందిన రవి అనే వ్యక్తుల ద్వారా సేకరించి, అక్రమంగా విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. పై వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా మిగతా నిందితులను పట్టుకునేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలనీ కోరారు . మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై కఠిన చర్యలు తీసుకోబడుననీ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు డిమాండ్...**

*వైరా రూరల్ ఏప్రిల్ 11 (ప్రభాత వార్త)*

వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు. పంటను కోసే దశలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవటం వలన దళారి వ్యాపారులు క్వింటా 1600 రూపాయల తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ మండలానికి ఒక కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పి ఐదు రోజులు గడుస్తున్నా నేటికీ అవి ప్రారంభం కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.






## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

*ఆళ్లపల్లి11 ఏప్రిల్ ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోపాడే గేద ప్రమాదవశాస్తు విద్యుత్ స్తంభం స్టేవైర్ తగిలి మృతి చెందింన సంఘటన మర్కోడు గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే మర్కోడు గ్రామంలో ముప్పిడి వెంకటేశ్వర్లు కు చెందిన పాడి గేద యధావిధిగా ఉదయం మేత కెళ్ళి సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో విద్యుత్ స్తంభానికి ఉన్న స్టే వైరుకు తగిలి మృతి చెందింది సుమారు ఆ గేద 75000 అవుతుందని గ్రామస్తులు గేదకు సంబంధించిన యజమాని అన్నారు. విద్యుత్ ఘాతానికి చనిపోయిన వాడిపాడి గేదెను కాంగ్రెస్ నాయకులు సుతారి కృష్ణ మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య పరిశీలించారు తక్షణమే విద్యుత్ అధికారులు పశు వైద్య శాల సిబ్బందిని పిలిపించి పంచనామా చేసి ఆ గేదకు విద్యుత్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించి వారి ఆదుకోవాలని అన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

**పురుగుల మందు తాగి మృతి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త*

పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన నూనె వినయ్



కుమార్(25) కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన బూర్గం పహాడ్ మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ నాగబిక్షం తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వినయ్ కుమార్ రాత్రి సమయంలో పురుగుల మందు తాగి బూర్గంపహాడ్ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తల్లి నూనె వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగబిక్షం పేర్కొన్నారు.

## ముచ్చర్ల పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

*కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శనివారం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ శంకుస్థాపన చేశా రు. పాలకవర్గ సభ్యులు, సిబ్బంది సౌకర్యా ర్థం వాటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీకి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతాయుత ఉద్యోగి వీరబాబు

**- బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ వీరబాబుకు ఎమ్మెల్యే పాయం సన్మానం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎక్సేంజ్ శాఖలో సుదీర్ఘకాలం పాటు ఎక్సేంజ్ శాఖకు సేవలు అందించిన వీ(ధీ)రుడు అయిన వీరబాబు సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మంకు బదిలీ అయ్యారు. 2014 మార్చి నెలలో ఎక్సేంజ్ ఉద్యోగం పొందిన ఈ వీ(ధీ)రుడు నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి, వీరి స్వస్థలం నెలకొండపల్లి మండల పరిధిలోని గవ్వలగూడెం అనే చిన్నగ్రామం చిన్ననాటి నుండి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం కొరకు ప్రయత్నాలు చేస్తూ ఈ ఉద్యోగాన్ని దక్కించుకున్నాడు ఈ వీరబాబు. ముందు హైదరాబాదులో ఆరు నెలల ట్రైనింగ్ అనంతరం మొదటగా వైరా పోస్టింగ్ దక్కించుకున్నాడు, అనంతరం సాధారణ బదిలీల్లో భద్రాచలం వచ్చిన అనతి కాలంలోనే అటు ప్రజల్లో,ఇటు అధికారుల్లో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడు. ఎన్నో స్టింగ్ ఆపరేషన్లు విజయవంతం చేసి తన మార్క్ చూపుతున్నాడు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తన వృత్తి మెరుగ్గానే కొనసాగించాడని పేరు, ప్రత్యేక రైడింగ్ లలో గుడుంబా స్థావరాలను గుర్తించడం అక్కడి సామాగ్రి, పానకం ధ్వంసం చేయడం, గుడుంబా,గంజాయి తరలింపు వాహనాలు పట్టుకోవడం తనకు వెన్నెతో పెట్టిన విద్యగా మలచుకున్నాడు. బావితరాల భవిష్యత్తు కొరకు ఇలాంటి ఉద్యోగులు ప్రతి స్టేషన్ కి ఎంతో అవసరం.

**- బూర్గంపహాడ్ ప్రత్యేకం**

గుడుంబా తయారీ అమ్మకాలలో బూర్గంపహాడ్ కూడా




ఒక ప్రత్యేకమే ఈ మండలం సైతం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధే, ఈ మండలంలో ఎన్నో వందల పానకం డ్రమ్ములు,గుడుంబా సామాగ్రి,పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు పట్టుకున్న జట్టులో భాగస్వామి ఇతను,ఎన్నో సంవత్సరాలు పనిచేసిన ఈ మండలంలోని అటు ప్రజల్లో,ఇటు నాయకుల్లో నిజాయితీకి నిలువెత్తు రూపం అయ్యారు వీరబాబు ప్రస్తుతం బదిలీ పై వెళ్తున్న వీరబాబును ప్రత్యేకంగా బూర్గంపహాడ్ పిలిచి స్వయంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వీరి ఉద్యోగ నిజాయితీని చెప్పి,వారి చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించారు. మరో జిల్లాలోని స్టేషన్ లో తన స్థానంలో తీసుకున్న బాధ్యతలకు శుభాకాంక్షలు తెలిపి,కొత్త ప్రదేశంలో సైతం ఇలానే ఉన్నత సేవలు అందించాలని, పదోన్నతులు పొందాలని ఆకాంక్షి స్తున్నట్టు ఎమ్మెల్యే అతనిని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తన అభిమాని బబ్బు,రాయుడు మాట్లాడుతూ వీరబాబు వంటి వారు వారి సేవలతో తన గొప్పతనాన్ని చాటుకున్నారని,



వారి కృషి, నిబద్ధత, నేతృత్వ లక్షణాలే ఆయనను ప్రత్యేక స్థానంలో నిలిపాయని, ఆప్కారి శాఖలో ప్రాణాలకు తెగించి రాత్రి పగలు తేడా లేకుండా విధులు సక్రమంగా నిర్వహించే సిబ్బందికి ఇటువంటి చిరు సన్మానాలు, ప్రోత్సహాలు తక్కువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు వీరబాబు యొక్క బాధ్యతాయుతమైన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికులు ఐక్యతగా ఉంటేనే న్యాయం జరుగుతుంది

**- భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు, గాంధీ పదం అధ్యక్షులు బూసిరెడ్డి**




**సారపాక, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దతు గా శనివారం భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు,గాంధీ పథం అధ్యక్షులు, ఐటీసీ కాంట్రాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి దీక్ష శిబిరం వద్దకు వచ్చి దీక్ష లో వున్న వారికి నిమ్మ రసం ఇచ్చి దీక్ష ను విరమింపచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు 13 వేతన ఒప్పంద లలో ఎంప్లాయిస్ యూనియన్ వారు తీరని నష్టం చేసుకుంటూ వచ్చారని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు అందరూ కలిసి ఒక్క తాటిమీదకు వస్తె తప్ప న్యాయం జరగదు అని తెలియచేశారు .కాంట్రాక్ట్ కార్మికులకు తమ పూర్తి మద్దతు ఎల్లపుడూ ఉంటుందని తెలియచేశారు కాంట్రాక్ట్ కార్మికుల కోసం ఏ విధమైన నిరసనలకు అయినా ముందుడి కార్మికుల పక్షాన ఉంటాను అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి గారు కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, షేక్ యాకుబ్ పాషా, బల్లం నాగయ్య , జేఏసీ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# మద్య రహిత గ్రామంగా "పెదముడిసిలేరు"

**- పంచాయతీలో తీర్మాణం**

**- గ్రామంలో మద్యం ఎవ్వరూ అమ్మవద్దు**

**- సర్పంచి సుహాసిని**


**చర్ల, ఏప్రెల్ 11,(ప్రభాతవార్త):**



పెదముడిసిలేరు పంచాయితీ పరిధిలోని పెదముడిసిలేరు గ్రామంలో ఎవ్వరూ మద్యం విక్రయించరాదని పంచాయతీ సర్పంచ్ బెండబోయిన సుహాసినీ గ్రామస్థులకు సూచించారు. మద్యం నాటుసారా వలన అనేక కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయని చదువుకోవాల్సిన వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి అర్ధంతరంగా చదువులకు స్వస్తి పలుకుతున్నారు.గ్రామస్తులు ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎటువంటి మద్యం విక్రయాలు జరపరాదని పంచాయితీలో పాలక వర్గం శనివారం తీర్మాణం చేసారు.మొదట సర్పంచ్ నేతృత్వంలో గ్రామ మహిళలు మద్య అమ్మకాలు జరిపే వారికి ముందస్తుగా హెచ్చరికలు చేసారు.అనంతరం మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.మహిళా లోకం తమ గ్రామంలో మద్య నిషేదం నడుంబిగించడంతో గ్రామ పెద్దలు వివిధ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద శ్యామల రామారావు తిప్పాపురం సర్పంచి సునిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం జిల్లా,రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** అఖిలభారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో సంఘం జెండాను రైతు సంఘం సీనియర్ నాయకుడు ఎలమంచి శ్రీనుబాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 17న పెద్దమ్మ తల్లి గుడి దగ్గర జరిగే జిల్లా మహాసభను అలాగే ఈనెల 23, 24,25 తేదీలలో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఏప్రిల్ 11 తేదీ 1936వ సంవత్సరంలో లక్నో నగరంలో బీహార్ కు చెందిన రైతాంగ నాయకుడు స్వామి సహజానంద అధ్యక్షుడుగా ఆచార్య ఎన్.జి.రంగా కార్యదర్శిగా ఏ ఐ కె ఎస్ ఏర్పడిందని అన్నారు ఆనాడు దేశ స్వతంత్రం కోసం మరియు జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ఏర్పడిన సభ దున్నేవాడికే భూమి అనే నినాదంతో అనేక పోరాటాలు చేసిందని అన్నారు తెలంగాణలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేరళలోని వైలార్ పోరాటం బెంగాల్ రైతాంగ పోరాటం మహారాష్ట్రలో వర్లీ ఆదివాసుల పోరాటం ఇలాంటి పోరాటం నడిపిన చరిత్ర కిసాన్ సభకు ఉందని అన్నారు అలాంటి కిసాన్ సభ దేశవ్యాప్తంగా కోటిన్నర సభ్యత్వం కలిగి ఉందని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ వ్యవసాయాన్ని అమెరికా బ్రిటన్ దేశాలకు అప్పజెప్పే పని చేస్తూ భారత రైతాంగం యొక్క నడ్డి విరుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కిసాన్ సభ పోరాడుతుందని తెలిపారు తెలంగాణలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని ఈ 90 ఏళ్ల స్ఫూర్తితో రైతాంగం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలపై రైతులను కూడగడుతూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.




# ఐఏఎస్‌పై ఆదివాసి ప్రేమ..!

**- రాహుల్ కు ఆదివాసి వికాస రత్న బిరుదు..**

**- మన్యానికి చేసిన సేవలకు గుర్తింపు..**

**భద్రాచలం,ప్రభాతవార్త:** కొండకోనల్లో నివసించే గిరి బిడ్డలకు అయన



అండదండగా ఉన్నారు. అక్షర జ్యోతులు వెలిగించారు. వారి సంస్కృతికి వారధిగా నిలిచారు. ఆచార, సంప్రదాయాలను గౌరవించారు. ఖిధ్రువతారఖిగా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు వీరి సేవలను గుర్తించారు. ఖిఆదివాసీ వికాసరత్నఖి అంటూ అభినందించారు. ఓ ఐఏఎస్ ను ప్రేమగా గౌరవించుకున్నారు. ఆయనే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....

**- ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానం.. :**

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు ఆదివాసి జేఏసీ తరఫున ఆదివాసీ వికాసరత్న బిరుదును ప్రధానం చేశారు. భద్రాచలంలో శుక్రవారం ఆదివాసి జేఏసీ నిర్వహించిన గిరిజన ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగగా, మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్ ఈ బిరుదును స్వీకరించారు.అడవి బిడ్డల ఆత్మ బంధువుగా,కొండ కోనల్లో నివసించే ఆదివాసీల కష్టాలను తన కష్టాలుగా భావించి క్షేత్రస్థాయిలో పిఓ రాహుల్ చేసిన కృషి అనన్యం అని ఆదివాసి జేఏసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. గిరి ప్రాంతంలో అక్షర జ్యోతులు వెలిగించడంలో, ఆధునిక వైద్య సౌకర్యాలు చేరవేయడంలో, వ్యవసాయ ప్రగతికి పీఓ చూపిన చొరవ అభినందనీయం అని పిఓను మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు విశిష్ట అస్తిత్వాన్ని కాపాడటంలో పీఓ ఒక రక్షణ కవచంలా నిలిచారని ప్రశంసల జల్లు కురిపించారు. మానవీయ కోణంలో పీఓ తీసుకున్న నిర్ణయాలు గిరిజన యువత భవిష్యత్ కు బంగారు బాటలు వేశాయని అభిప్రాయపడ్డారు.

**- మన్యంలో పిఓ సేవలకు గుర్తింపు..:**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.రాహుల్ గిరి బిడ్డల మన్ననలను పొందారు. ఆయన పరిపాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి బాటలో పడుతున్నాయి. విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే... గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల రక్షణకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు రాష్ట్ర గవర్నర్ కూడా ప్రత్యేకంగా కొనియాడటం జరిగింది. దీంతోపాటు ఇటీవల భద్రాచలంలో గిరిజన మార్ట్ ఏర్పాటు చేసి అటవీ ఫలాలు ప్రజలకు అందేలా చేశారు. ప్రధానంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించారు. ఇదిలా ఉంటే గిరిజన ఇలవేల్పులకు సంబంధించి ప్రత్యేక పుస్తకం తీసుకొచ్చారు. తరతరాల చరిత్రకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకం ఉంది. విద్యా వ్యాప్తికి ఎంత చేయాలో అంత చేశారు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరి బిడ్డలకు ఇంగ్లీషు సులభతరం చేశారు. ఉన్నత విద్యారంగ అభివృద్ధి కోసం పిల్లలకు ఆర్థిక ప్రోత్సాహకాలు, లాప్టాపుల బహుకరణ చేశారు. తరచూ విద్యాలయాలను సందర్శిస్తూ పిల్లలకు మార్గదర్శకంగా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు ప్రగతి పదం వైపు ముందుకు సాగుతున్నారు. వారి తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లువెత్తుతోంది. రాహుల్ ఐఏఎస్ సృష్టించిన అద్భుతాలు గిరిజన లోకానికి ఆనందదాయకంగా మారింది. అందుకే ఆదివాసీలు రాహుల్ ఐఏఎస్ పట్ల ప్రత్యేక ప్రేమ ప్రదర్శిస్తున్నారు. ఆదివాసి వికాసరత్న అంటూ బిరుదుని అంకితం చేశారు. ఐటీడీఏ పీవో రాహుల్ కోయ భాషలో మాట్లాడటం వారిని అమిత ఆనందానికి గురి చేస్తోంది.

# త్రివేణిలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**
త్రివేణి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. అంటరానితనం కుల నిర్మూలన కై పాటుపడిన సామాజిక సంస్కర్త అని వారు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి 1873 సెప్టెంబర్ 24న "సత్యశోధక్ సమాజ్"స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు, అలాగే ప్రస్తుత సమాజంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కుల, మత రహిత సమాజంలో మనమంతా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్



విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంపిణీకి ముందే పక్కదారి

**– దళారులకు అండగా రేషన్ డీలర్లు**
**– రేషన్ షాప్ ల నుంచి నేరుగా దళారుల చేతుల్లోకి రేషన్ బియ్యం**
**– బియ్యం కు బదులుగా లబ్ధిదారులకు డబ్బులు పంపిణీ**
**– కొన్నిచోట్ల గోదాము నుంచి నేరుగా దళారుల చెంతకు**
**– రూ కోట్లు గడిస్తున్న దళారులు**
**– చోద్యం చూస్తున్న సివిల్ సప్లై అధికారులు**
**– రంగంలోకి దిగిన ఎన్ఫోర్స్మెంట్ శాఖ**
**– తనిఖీల్లో బయటపడ్డ రేషన్ డీలర్ల వ్యవహారం**
**– ఇల్లందు, టేకులపల్లిలో 450 క్వింటాళ్ల బియ్యం పట్టివేత**

**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అక్రమార్కులకు సంపదను చేకూరుస్తున్నాయి.. పేద ప్రజలకు అందాల్సిన ప్రజా పంపిణీ సన్నబియ్యం దళారుల చేతులకు చేరుతుంది.. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని ప్రజలకు పౌష్టికాహారం అందించాలని దృఢ సంకల్పంతో లావు బియ్యం స్థానంలో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.. రేషన్ బియ్యం ను ఆసరాగా చేసుకుని దళారులు రూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు.. ప్రజా పంపిణీ బియ్యాన్ని ప్రజలకు అందించాల్సిన రేషన్ డీలర్లు దళారులతో కుమ్మక్కై కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారు. బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు యథేచ్ఛగా తరలిస్తున్నారు. రేషన్ డీలర్లకు ప్రభుత్వం అందిస్తున్న కమిషన్ తో పాటు ప్రజా పంపిణీ బియ్యాన్ని ప్రజలకు అందించకుండా ప్రజలకు తక్కువ మోతాదులో డబ్బులు చెల్లిస్తూ దళారుల చేతుల్లోకి బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే కమిషన్ సరిపోక అందుకు పదింతలు రెట్టింపు ధరకు దళారులకు బియ్యాన్ని అమ్ముకోవడం గమనార్హం. ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అందాల్సిన బియ్యాన్ని ముందస్తుగానే పంపిణీ చేయకుండా నేరుగా దళారుల చేతులకు బియ్యాన్ని ముట్ట చెబుతూ రేషన్ డీలర్లు లక్షల్లో సంపాదనకు తెర లేపారడానికి ఇల్లెందులో పలు రేషన్ దుకాణాలపై గతంలో ఎన్ఫోర్స్మెంట్ శాఖ తనిఖీలు నిదర్శనంగా మారాయి. స్థానిక జిల్లా పౌరసరఫరాల శాఖ అక్రమ రేషన్ దందాను అరికట్టడంలో పూర్తిగా విఫలం కావడంతో నేరుగా రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ శాఖకు పలు ఫిర్యాదులు అందడంతో ఆ శాఖ మెరుపు దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో నాలుగు రేషన్ దుకాణాలను తనిఖీలు చేపట్టిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్టాక్ చెక్ చేయడంతో రెండు దుకాణాల్లో 160 క్వింటాళ్ల బియ్యం పంపిణీకి ముందే మాయం అయినట్టుగా అధికారులు నిగ్గు తేల్చారు. దీంతో అక్రమ రేషన్ దుందాకు రేషన్ డీలర్లే సూత్ర పాత్రధారులుగా వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదనేది బహిర్గతమైనది.

**– ప్రజలకు చేరకముందే దళారుల చేతుల్లోకి**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మూడు పూటలా సన్న బియ్యంతో కడుపునింపాలని భావించి సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా అందిస్తుంది. ప్రజలకు అందాల్సిన సన్నబియ్యాన్ని రేషన్ డీలర్లు మొన్నటి వరకు ప్రజలకు సరఫరా చేసి అనంతరం వారి నుంచి డబ్బులకు తిరిగి తీసుకునేవారు. కానీ నేడు ముందస్తు ఒప్పందంతో సన్నబియ్యాన్ని గతం కంటే ఎక్కువ ధరకు తీసుకుంటూ ప్రజలకు అందించకుండానే నేరుగా దళారులకు విక్రయిస్తూ తమ ఖజానాను నింపుకుంటున్నారు. వాస్తవానికి లబ్ధిదారులకు రేషన్ షాపులో తంబ్ వేశాక బియ్యాన్ని అందించాల్సి



ఉంటుంది. ఈ నిబంధనలు ఏవి పాటించకుండానే ముందస్తుగా బియ్యాన్ని అక్రమార్కులకు చేరవేస్తూ అనంతరం బియ్యం స్థానంలో డబ్బులను చెల్లించి తంబు వేయించుకుంటున్నారు. మండలంలో రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని సగానికి పైనే దళారులకు విక్రయిస్తూ యతెచ్చాగా నిబంధనలు రేషన్ డీలర్లు అతిక్రమిస్తున్నారని ఎన్ఫోర్స్మెంట్ దాడులతో స్పష్టమైనది. స్థానిక పౌరసరఫరాల శాఖ అధికారులు ఆమ్యామ్యాలకు లోబడుతున్నందుననే ఇటువంటి బరితెగింపు పనులకు రేషన్ డీలర్లు తెగబడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**– ఇల్లందు మండలంలో రేషన్ మాఫియా అడ్డాలు ఇవే..**

అక్రమ అక్రమ రేషన్ దుందాకు ఇల్లందు మండలం అడ్డాగా మారిందని చెప్పొచ్చు. ఇల్లందు మండలం తో పాటు కారేపల్లి, టేకులపల్లి మండలం, మహబూబాబాద్ కు చెందిన పలువురు రేషన్ మాఫియా కలిసి వందలాది క్వింటాల రేషన్ బియ్యాన్ని కాకినాడ మచిలీపట్నం పోర్టులకు, రాత్రికి రాత్రి చేరవేస్తున్న దళారులు. ఒక్కో లారీ రేషన్ బియ్యాన్ని తరలిస్తే సుమారు రూ రెండు లక్షల మేర దళారులు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ లారీలు జిల్లాలు దాటే క్రమంలో సరైన తనిఖీలు లేకపోవడం అధికారులు పట్టించుకోకపోవడం వలన దళారులు తమ రేషన్ దందాను ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. స్థానిక అధికారులకు ముడుపులు ముట్ట చెపుతుండడంతోనే దళారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఇల్లందు మండలంలోని సత్యనారాయణపురం లచ్చగూడెం, స్టేషన్ బస్తి, మోదుగులగూడెం, ముకుందాపురం, కొమ్ముగూడెం, రేపల్లెవాడ ప్రాంతాలలో ప్రత్యేక పిన్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి లారీల ద్వారా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం.

**– పట్టుబడ్డ ఆపరు.. కేసులైన పట్టించుకోరు**

ఇల్లందులో అక్రమ రేషన్ దందాను కొనసాగిస్తున్న పలువురు ఇప్పటికే పలుమార్లు పట్టుబడ్డప్పటికీ సరైన చర్యలు లేకపోవడం గమనార్హం. పట్టుబడ్డ వారిపై పిడికేసులు పెట్టినప్పటికీ ఒకవైపు కోర్టుల చుట్టూ తిరుగుతూనే మరోవైపు తమ అక్రమ రేషన్ తందాను సాగిస్తూ రూ కోట్లు గడిస్తున్నారు. దళారుల్లో ఏమాత్రం జంకు లేకుండా పట్టుబడ్డపాటికి తమ దందాను కొనసాగించడంపై లోపాయికార ఒప్పందాలే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**– ఒక్క రోజే 450 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత**

ఇల్లందు, టేకులపల్లి మండలాల పరిధిలో శనివారం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకోవడం గమనార్ధం. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పంచనామ నిర్వహించి సివిల్ సప్లై అధికారులు కేసులు నమోదు చేశారు. లారీలలో రేషన్ బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉన్న క్రమంలో సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఇలా పట్టుకున్న బియ్యం కొద్ది మొత్తమే అని ఇప్పటికే వేల క్వింటాళ్ల బియ్యం కొంతమంది దళారులు తరలించినట్లు సమాచారం. మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పోస్తుండడంతో డీలర్లు లబ్ధిదారులకు డబ్బులు చెల్లించి ఆ బియ్యం మొత్తాన్ని రాత్రికి రాత్రే దళారుల చేతికి చేరవేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సివిల్ సప్లై అధికారులు రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపడితే అసలు విషయాలు బహిర్గతమవుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# జాతీయస్థాయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న బృందానికి మంత్రి జూపల్లి ప్రశంస

**– పోటీల్లో పాల్గొన్న బృందంలో దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ఒకరు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మార్చి నెలలో ఢిల్లీలో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ కల్చరల్ కాంపిటీషన్లో పాల్గొన్న తెలంగాణ బృందం సభ్యులను ఆ పోటీలలో మూడు బహుమతులు సాధించినటువంటి తెలంగాణ కళాకారులను రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించి పార్టిస్పేషన్ సర్టిఫికెట్లను అందజేశారు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి వారందరినీ అభినందిస్తూ ముందు ముందు తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో బహుమతులు తీసుకురావాలని జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే వారికి తమ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు ఈ సర్టిఫికెట్లు అందుకున్న వారిలో దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ పరిధిలోనున్న పెదపాడు ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ కల్చరల్ సెక్రెటరీ యామిని కనకతార టీం మేనేజర్ శ్రీశైలం టీం అందరినీ మంత్రి జూపల్లికి పరిచయం చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ఉపాధ్యాయుడు మళ్ళా మోహన కుమార్ జాతీయస్థాయిలో రాష్టం తరఫున జానపదం నృత్యం బృందం టీం లో పాల్గొన్నందుకుగాను సర్టిఫికెట్ లభించింది దీంతో మళ్ళ మోహన్ కుమార్ కు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది టీం అందరినీ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి సంచాలకులు భాషా సాంస్కృతిక శాఖ వారు ప్రత్యేకంగా అభినందించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఈ బృంద సభ్యులను సెక్రటేరియట్ నందుగల తన చాంబర్ కు పిలిచి ప్రత్యేకంగా అభినందించారు తెలంగాణ స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్క కూడా ప్రత్యేకంగా అభినందించారు ఈ సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవంలో ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ పట్టు వస్త్రాలతో మంత్రిని అతిథులను సత్కరించారు స్వామివారి కల్యాణ తలంబ్రాలను అందజేశారు స్వామివారి ప్రసాదాలను కూడా అందజేశారు స్వామివారి తలంబ్రాలు ప్రసాదం అందుకున్న అతిధులు ఆనందించారు.





# కల్లూరులో ఘనంగా మహాత్మ పూలే జయంతి

**కల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**
హాత్మ పూలే జయంతి సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, ఖమ్మం పాటి రాధా వీరస్వామి, నాయకులు మేకతొట్టి పుల్లయ్య, కొండూరు కిరణ్ కుమార్, బైర్ల కాంతారావు, దామల రాజు, వేము దినాకర్, జంగం నరసింహారావు, కొత్తపల్లి వెంకటి, మేకల కృష్ణ, ఖమ్మంపాటి పుల్లారావు, రవి కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు...

**- రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలు...**

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఖిఅరైవ్ అలైవ్2026ఖి లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, వాహన దారులు భాగస్వాములు కావాలని కోరారు. స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు, మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్



డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలు... 13వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం. 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం. 15వ తేదీ బుధవారం స్కూళ్ళు, కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. స్కూళ్ళు, కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులు 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు, యూనిఫామ్ మరియు ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం. 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స, స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. 18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం, ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ. జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత, ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.





# రోడ్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి.. మండల స్థాయి సమీక్షా సమావేశం

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్ , ఏప్రిల్ 11:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో రోడ్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. నారాయణ, మండల రెవెన్యూ అధికారి దారా ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్ హాజరై పలు ముఖ్య అంశాలపై చర్చించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వారు స్పష్టం చేశారు. కార్యాచరణలో భాగంగా ఈ నెల 13వ తేదీన రోడ్ సేఫ్టీ గ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 13 నుండి 18 వరకు జరిగే 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రోడ్డు భద్రతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాలను తగ్గించి ప్రజల భద్రతను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో చెన్నకేశవరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి

**- బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరునాయక్**



**పాల్వంచ టౌన్, ఏప్రిల్11 ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కెటిపిఎస్ ఎదుట దీక్షలు చేస్తున్న ఆర్టిజన్లకు బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ సంఘీభావం తెలిపారు. శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు పలికి మాట్లాడుతూ ఆర్టిజన్లను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ ఒకే విధమైన సర్వీస్ రూల్స్‌ను వర్తింపచేయాలన్నారు. వారి విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, తొమ్మిదేళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వడంతోపాటు జెన్కోలో పనిచేస్తున్న ఆర్టిజన్లందరికీ నివాస సదుపాయం కల్పించాలన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంలో ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేంతవరకు తమ జేఏసీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల జేఏసీ నాయకులు నూనావత్ రవి నాయక్, ధరావత్ కృష్ణ, ఇస్లావత్ అనిల్, బాలాజి, కుమార్, శంకర్, శ్రీను, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

**- జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**





ఆరోగ్య వారం కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమంలో శనివారం డ్రగ్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డే ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన డ్రగ్ అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నియంత్రణలో భాగస్వాములు కావాలని, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు కలిసి చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి కళ్యాణ్, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రతాప్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియేషన్ శిక్షణలో కొత్తగూడెం విశ్రాంతి అధికారులు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**



సంస్థాగత మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడము లో భాగంగా తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ జ్యూడిషల్ అకాడమీ సికింద్రాబాద్ లో విశ్రాంత ప్రభుత్వ, ప్రభుత్వరంగ సీనియర్ అధికారులకు మీడియేషన్, కన్సీలియేషన్ ప్రాజెక్ట్ చే ఐదు రోజుల మీడియేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏప్రిల్ 6 వ తేదీనుంచి 10 వ తేదీ వరకు నిర్వహించారు. కొత్తగూడెం నివాసులైన పి.వి.రాజారావు (ఎల్ఐసీ), ఆర్టీసీ బాబు, రామచంద్రరావు (బీఎస్ఎన్ఎల్) లు ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొని శిక్షణ పొంది, జస్టిస్ కె. లక్ష్మణ్ ( హైకోర్ట్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ) చేతుల మీదుగా సర్టిఫికెట్స్ తీసుకున్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీసులో పూలే జయంతి

**కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 199 వజయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు పూలె జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా ఫూలే జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకముగా బడ్జెట్ ను కూడా కేటాయించటం జరిగిందని చెప్పారు. గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పీతాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, సింగరేణి బిసి చీఫ్ లైజన్ ఆఫీసర్ పి.హరి శంకర్, కార్పొరేట్ బిసి ఓబిసి లైజన్ ఆఫీసర్ మురళి, కార్పొరేట్ ఎస్సి లైసన్ ఆఫీసర్ డాక్టర్ కే.మాలతి, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరమ్, కార్పొరేట్ బిసి ఓబిసి వైస్ ప్రెసిడెంట్ గోలి.వెంకటేశ్వర్లు, ఎస్సి ఎస్టి ఉద్యోగస్తుల



సంక్షేమ సంఘ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి సంక్షేమ సంఘం నాయకులు బి. నాగేశ్వరరావు, బిసి అసోసియేషన్సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ టి.నరేంద్రబాబు, బిసి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఆర్.వేంకటేశ్వర ప్రకాష్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ ఏరియా జిఎం లు, అధికారులు, బిసి ఓబిసి నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు , ఇతర అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్‌లో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు...

**బోనకల్, ప్రభాతవార్త:** స్థానిక షైన్ హై స్కూల్ లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జ్యోతిరావు పూలే మరియు సావిత్రి భాయ్ పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషి గురించి, నేటి సమాజానికి స్త్రీ విద్య ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన పల్లా కొండలరావు, చింతల చెరువు కోటేశ్వరరావు , దొండపాటి నాగేశ్వరావు. గుగులోత్ నరేష్. లు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,



అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వాట్సాప్ ద్వారా ఇంటర్మీడియట్ ఫలితాలు...

**- మీ సేవ వాట్సాప్ ప్లాట్‌ఫామ్‌లో 580కు పైగా సేవలు**

**- డిజిటల్ సేవల్లో తెలంగాణ ముందంజ : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ సేవల విస్తరణ వేగంగా కొనసాగుతోంది. ప్రజలకు సులభంగా, వేగంగా ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన మీ సేవ వాట్సాప్/చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ ప్రస్తుతం 580కు పైగా సేవలను అందిస్తూ రాష్ట్రంలో ప్రముఖ డిజిటల్ సేవా వేదికగా నిలుస్తోంది. 2025 నవంబర్ 18న ప్రారంభమైన ఈ సేవలు తక్కువ సమయంలోనే విస్తృతంగా ప్రజాదరణ పొందాయి. ప్రజలు 8096958096 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సందేశం పంపడం ద్వారా వివిధ ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చు. తాజాగా ఈ సేవల్లో భాగంగా తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు పరీక్ష ఫలితాలను వాట్సాప్ ద్వారా పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏప్రిల్ 12, 2026 నుండి విద్యార్థులు తమ ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఈ విధానంతో వెబ్‌సైట్‌లలో లాగిన్ కావడం లేదా మీ సేవ కేంద్రాలను సందర్శించడం అవసరం ఉండదు. ఇప్పటికే లక్షలాది మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్ మరియు ఎస్సెస్సీ హాల్ టికెట్లను ఉచితంగా, తక్షణం అందించిన ఈ ప్లాట్‌ఫామ్, విద్యార్థులకు మరింత సౌలభ్యం కల్పిస్తోంది. విద్యార్థులు తమ ఫలితాలను పొందేందుకు ముందుగా 8096958096 నంబర్‌ను "మీసేవా తెలంగాణ"గా సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో "హాయ్" మెసేజ్ పంపాలి. అనంతరం "బీఐఈ ఎగ్జామ్ రిజల్ట్" సేవను ఎంపిక చేసి, తమ రోల్ నంబర్, సంవత్సరం (1వ లేదా 2వ సంవత్సరం), స్ట్రీమ్ (జనరల్ లేదా వొకేషనల్) వివరాలను నమోదు చేసి సమర్పిస్తే, ఫలితం వెంటనే వాట్సాప్‌లో అందుతుంది. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మీ సేవ వాట్సాప్ సేవలు ప్రజలు ప్రతిరోజూ వినియోగించే డిజిటల్ వేదికల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రతి ఇంటికి చేరవేసే వినూత్న చర్యగా నిలుస్తున్నాయని తెలిపారు.

# డిమాండ్లను ప్రభుత్వం అతి త్వరలో పరిష్కరిస్తుంది...

**- సీఎం, డిప్యూటి సీఎం, మినిస్టర్లతో మాట్లాడాను...**

**- మీ సమస్య పరిష్కరానికి సానుకూలంగా ఉన్నారు..**

**- కేటీపీఎస్ ఆర్టిజన్ కార్మికులకు మద్దతు తెలిపిన "కోనేరు చిన్ని"**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

కార్మికుల దగ్గరికి రావటం, కార్మికుల సమస్యలు తెలుసుకోవటం, కార్మికుల సమస్యల కోసం వారితో కలిసి పోరాటం చేయడం ఆయనకు చిన్నప్పటి నుండి అలవాటు... అదే అలవాటుతో ఆర్టిజన్ కార్మికులకు సమ్మె శిబిరాన్ని సందర్శించారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని). కె.టి.పి.యస్ కర్మాగారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టిషన్ కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధనకై జరుగుతున్న సమ్మె కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని సంఘీభావాన్ని, సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా కొనేరు చిన్ని మాట్లాడుతూ... కార్మికుల దగ్గరికి రావటం, కార్మికుల సమస్యలు తెలుసుకోవటం, కార్మికుల సమస్యల కోసం వారితో కలిసి పోరాటం చేయడం చిన్నప్పటి నుండి అలవాటు అని, 1998లో ఇదే సమ్మె చేస్తా ఉంటే వారి తండ్రి కోనేరు నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ రోజులో 1200 వందల మందిని ఒకేసారి పేర్మినెంట్ చేపించిన ఘనత కోనేరు కుటుంబానికి దక్కుతున్నదని తెలిపారు. గతంలో అట్టీషన్ కార్మికులు అనేకసార్లు సమ్మె చేశారు.. గేటు ముందు నేను ప్రతి సమ్మెకు వచ్చిన, ప్రతి సమ్మెల్లో కూడా కార్మికుల పక్షాన నిలబడి వారికీ న్యాయమైన పోరాటాలు, న్యాయమైనటువంటి డిమాండ్లను నిర్వచాలని ప్రతిసారి నేను ఉద్యమంలో పాల్గొన్నానని నేను మరొక్కసారి మీ అందరికీ గుర్తు చేస్తున్నానని చెప్పారు. కార్మికుల సమస్యల ఏదైతే సమస్య ఉందో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లండి, అది కాకుండా కార్మికులకు పిచ్చిపిచ్చిగా నోటీసులు ఇచ్చి బెదిరిస్తే మేము సహించమని, గత 9 సంవత్సరాలుగా చేస్తున్న కార్మికులకు మాట ఇచ్చారు పేర్మినెంట్, అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పు ఇవాళ్ళ శాంతియుతంగా చేస్తున్న సమ్మెను అడ్డుకోకుండా డిఎస్పీ కి చెప్పాను.. ఎస్పీ కి చెప్పి, వాళ్ళు వాళ్ళు ఏదైతే ప్రశాంతంగా చేస్తున్నారో ఆ ఉద్యభానికి ఎటువంటి అడ్డంకులు సృష్టించొద్దు అని పోలీస్ వారికీ చెప్పరు. ఇక్కడికి రాక ముందే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మీ సమస్యలు ఫోన్ ద్వారా వివరించానని, ఇది అబద్ధం కాదు, నిన్న మొన్న పేపర్ లో వచ్చిన పేపర్ కటింగ్, మీకు వాళ్ళు ఇచ్చిన నోటీసు ఏది యితే పేపర్లు వచ్చినయా వారికి వాట్సాప్ ద్వారా పెట్టి ప్రత్యక్షంగా మాట్లాడి నేను అక్కడికి వెళుతున్న... వారికి మనం తొందరలో న్యాయం చేయాలి అని చెప్పగా... వారు కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలో తప్పనిసరిగా న్యాయం చేస్తామని మనస్ఫూర్తిగా చెప్పారు. తమిళనాడు ఎన్నికలు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సందర్భంగా నేను మీకు మాటిస్తున్న రెండు మూడు రోజుల్లో మీ డిమాండ్లకు ప్రభుత్వం తప్పనిసరిగా మిమ్మల్ని అందరిని పిలిచి మాట్లాడి మీకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేసినటవంటి అప్పులు గాని, ఈ సంస్థని దివాలా తీసిన తీరు గానీ, అనేక ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వం ఉంది. సోదరులు చెప్పినట్టు దీనికి ఏమి భారం పడదు కాబట్టి న్యాయమైన డిమాండ్లు ఏదైతే ఉందో కార్మికులకు పర్మినెంట్ చేయాలి, కార్మికులకు కేటీపీఎస్ స్క్వాటర్స్ లో ఇల్లు, హాస్పిటల్ సౌకర్యం తదితరుల డిమాండ్లను తప్పనిసరిగా రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తాం. తప్పనిసరిగా కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేల తో కలిసి మీ న్యాయమైన డిమాండ్లు మీకు మద్దతుగా, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, 2వ డివిజన్ కార్పొరేటర్ భవిత, 3వ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను, 5వ డివిజన్ కార్పొరేటర్ నూకాల సరిత, 45వ డివిజన్ కార్పొరేటర్ దంతబోయిన నరేష్, 55వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్, 59 వ డివిజన్ కార్పొరేటర్ రవి రాంబాబు, 39వ డివిజన్ నాయకులు జొన్నాడ కృష్ణ, టి.యు.ఎఫ్ నాయకులు రషీద్, మల్జూర్, వివిధ పార్టీల నాయకులు, విద్యుత్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:** వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సామాజిక వేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చదువును దూరం చేసే చర్యలను వ్యతిరేకిస్తూ స్కూల్స్ ఏర్పాటు చేశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలే ద్వారా మహిళలకు విద్యను అందించాడన్నారు. విద్యను అభ్యసించడం వలన సామాజిక మార్పు, ఆర్థిక సమానత్వం సాధ్యమని జ్యోతిరావు పూలే నమ్మారన్నారు.

# ఐదు గ్రామపంచాయతీల కోసం సమరభేరి

**- సోమవారం భద్రాచలంలో భారీ సభ**

**- హాజరుకానున్న రేణుకా చౌదరి**

కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తూ సోమవారం భద్రాచలంలో భారీ సమరభేరి సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మాజీ కేంద్ర మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీల అంశంపై స్థానిక ప్రజల్లో అసంతృప్తి కొనసాగుతోంది. వాటిని తిరిగి తెలంగాణలో చేర్చాలని ప్రజలు, వివిధ సంఘాలు ఎన్నో రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ సమస్యను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు జరిగే సమరభేరికి ఆమె హాజరవుతున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ సభలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. భద్రాచలం ప్రాంతంలో ఈ సభకు రాజకీయ ప్రాధాన్యం నెలకొంది.

# కాంగ్రెస్ బలోపేతనికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి
- ఇందిరమ్మ చీరాల పంపిణి చేసిన మేయర్
- అధికార ప్రతినిధులుగ ఎన్నికైన ఏలూరి, పల్లెబోయినలకు సన్మానం

ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 11(ప్రభాతవార్త):



వచ్చే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్ లలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్‌ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పిలుపునిచ్చారు. శనివారం 5వ డివిజన్ లో డివిజన్ నూతకార్యవర్గంకి కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రప్ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందేలాకాంగ్రెస్ నాయకులు చూడాలన్నారు. టీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో చేసిన ఆగడలు ఎప్పటికి అప్పుడు ఎండగడుతూ ప్రజల్లో కాంగ్రెస్ అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఇప్పటికే ఖమ్మం అభివృద్ధి కి మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం ఎంతో అభివృద్ధి చెందుతుందని డివిజన్ లలో ఎక్కడ పక్ష పతం లేకుండా అందరికి సమానంగా కమిటీలు వేయడం జరిగిందన్నారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ కమిటీలో అధికాప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన ఏలూరి శ్రీనివాసరావు, పల్లెబోయిన చంద్రయ్య, తదితరులను ఘనంగా సన్మానించారు. తదుపరి మేయర్ పునుగోళ్ళ నీరజ చేతుల మీదుగా డివిజన్ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చీశారు. ఈ కార్యక్రమంలో దండా ప్రసాద్, ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షుడు నరాల నరేష్, కోనేటి నారాయణ, భూక్య రమేష్, మేకల వీరన్న, రజిని, బంధు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిన్సియర్‌గా డ్యూటీ చేస్తే అదే గుర్తింపునిస్తుంది...

- గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం

- సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు

- వైద్య శాఖకు కలెక్టర్ అంకిత్ అభినందనలు



**కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు .గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు



లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలిమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు. ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు.జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపరింటెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

- ఐడిఓసిలో పూలె జయంతి...

- పాల్గొన్న కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ముందుగా తన భార్యకు విద్య అందించి, మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారికి సామాజిక న్యాయం అందించేందుకు కొత్త దారులు చూపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జాతి, వర్ణ వివక్షలను వ్యతిరేకిస్తూ సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేసిన పూలే ఆలోచనలు ఈనాటికీ ఎంతో ప్రాసంగికమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి దినేష్ ఎ.డి. మైన్స్, ఉపేందర్ ఇ.డి ఎస్.సి. కార్పోరేషన్, జి. శ్రీనివాస్ జిల్లా ఆడిట్ అధికారి డ సుదీర్ కుమార్ పంచాయితీరాజ్ శాఖ,జిల్లా అధికారులు, బి సి సంఘ నాయకులు కొదుమూరు సత్యనారణ బొర్రా జయమ్మ గుమలాపురం సత్యనారణ జి. కృష్ణ, ఇంద్రాల మురళి, వారాధి సత్యనారాయణ, బండి రాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యాక్రమంలో పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు పూలే

- సామాజిక సమానత్వం కోసం పూలే ఆదర్శనంగా పోరాడాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌ఖిలో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. నేటి తరానికి పూలే జీవితం ఒక మార్గదర్శి అని, ఆయన ఆలోచనలను గ్రామగ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అట్టడుగు వర్గాల విముక్తి కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆర్టిజన్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న



ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాల్వంచలోని కెటిపిఎస్ ఎదుట దీక్షలు చేస్తున్న ఆర్టిజన్లకు సంఘీభావం తెలపడానికి వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సుమారు 60 మందిని లక్ష్మీదేవిపల్లి పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలోని ఇతర విద్యుత్ ప్లాంట్‌లలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు రెండు బస్సుల్లో కొత్తగూడెం మీదుగా పాల్వంచలోని కేటీపీఎస్‌కు వెళ్లి దీక్షకు సంఘీభావం తెలపడానికి వస్తుండగా సమాచారం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి ఆ బస్సులను అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా బస్సుల్లో వస్తున్న వారందరినీ లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు. శాంతియుత మార్గంలో ఆందోళన చేస్తున్న ఆర్టిజన్లకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకుని అదులోకి తీసుకోవడం హేయమైన చర్య అని వారు అభిప్రాయపడ్డారు. మా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ దీక్షలు కొనసాగిస్తున్న తోటి ఆర్టిజన్లకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, మా ఆందోళనను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శం..

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని, అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని, సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు. మహిళల హక్కులు, విద్యా బోధన, సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి, స్త్రీలకు పునర్వివాహాలు జరిపించారన్నారు. నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,కొండా విజయ్ భాస్కర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో డ్రగ్స్ వ్యతిరేకంగా భారీ ర్యాలీ - యువతకు జాగృతి పిలుపు

- ప్రజా పాలనలో భాగంగా డ్రగ్స్ ఫ్రీ సొసైటీకి బలమైన సందేశం
- కెమిస్టుల ముందడుగు - సమాజానికి ఆరోగ్య చైతన్యం
- విద్యార్థులతో కలిసి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం విజయవంతం
- ఖమ్మం నగరంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమానికి ప్రజల మద్దతు
- వ్యాసరచన పోటీలతో యువతలో చైతన్యం - విజేతలకు సత్కారం





**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త ఏప్రిల్ 11:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం జిల్లాలో డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా శనివారం ఒక భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని కెమిస్ట్ భవన్, మయూరి సెంటర్ నుండి ప్రారంభమై పాత ఎల్.ఐ.సి. ఆఫీస్, త్రీ. సెంటర్ వరకు ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, యువత, వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా, ఈగల్ టీమ్ శీ.ఐ. రవి ప్రసాద్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే బ్రౌన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన డా. ఫలక్ నాజ్ మరియు ఫార్మసీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజానికి ఎంతటి ప్రమాదకరమో వివరించారు. మందుల సరైన వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే మందుల అమ్మకాల విషయంలో కెమిస్టులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రౌన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల కోసం "డ్రగ్స్ రహిత సమాజం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. జిల్లా మరియు నగర కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ యూనిట్ల ప్రతినిధులు, మెడికల్ రెప్రజెంటేటివ్స్, స్థానిక ప్రజలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నగర కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.







# ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం

**ఖమ్మం వైద్య విభాగం, ఏప్రిల్11(ప్రభాతవార్త):** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం ( డి అడిక్షన్ సెంటర్ ) ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కేంద్రం ద్వారా మద్యపానం, మత్తు పదార్థాల అలవాట్లకు గురైన వారికి సలహా సేవలు, చికిత్స సహాయం మరియు పునరావాస మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, ఈ కేంద్రం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, ముఖ్యంగా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మత్తు వ్యసనం గురించి మాట్లాడుతూ, మత్తు పదార్థాలను పదే పదే వినియోగించడం వల్ల శరీరం మరియు మనసు వాటిపై ఆధారపడే స్థితిని మత్తు వ్యసనం అంటారని, ఇది క్రమంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు, మానసిక అస్థిరత, కుటుంబ కలహాలు మరియు సామాజిక సమస్యలు ఏర్పడతాయని వివరించారు. ఒకసారి ఈ అలవాటు ఏర్పడితే దాన్ని విడిచిపెట్టడం కష్టం అవుతుందని, కాబట్టి ప్రారంభ దశలోనే నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్తు నియంత్రణ, నియమ నిబంధనల బలోపేత దినోత్సవం ( డ్రగ్ కంట్రోల్ రెగ్యులటరీ స్ట్రెంగ్త్నింగ్ డే ) సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఇందులో డ్రగ్స్ మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, వాటి వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై



ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలియజేశారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ , మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య మిశ్రా, ఔషధ పరిశీలకుడు అనిల్ ,పాలేరు నుండి నర్సింగ్ విద్యార్థులు, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నుండి వైద్య విద్యార్థులు, సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ , మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య మిశ్రా గారు, ఔషధ పరిశీలకుడు అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీల విజేతలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మత్తు వ్యసనాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన ముందడుగు పడింది.

# అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 11(ప్రభాతవార్త):** అనాధ మృత దేహానికి అన్నం వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ పరిధిలో బొమ్మన సెంటర్లో ఇటీవల బొల్లం మల్లయ్య 50 సంవత్సరాలు యాచకుడు అనారోగ్యంతో పడిపోయి ఉండగా 108 ద్వారా వన్ టౌన్ పోలీస్ వారు వైద్యశాలలో చేర్చగా చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందినాడు మృతుడి బంధువులు ఉండి కూడా ఎవరూ రానందున వన్ టౌన్ పోలీస్ వారు అనాధ మృతదేహం గా భావించి మృతదేహాన్ని అంత్య క్రియలు చేయు నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని మృతదేహాన్ని వన్ టౌన్ ఎస్ఐ శ్రీ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చిరి నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.






# శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సైన్స్ మ్యూజియంను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా



కేంద్రంలో జిల్లా సైన్స్ మ్యూజియం సైన్స్ సెంటర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, బాల బాలికలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇలాంటి సైన్స్ మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి ఈ జిల్లా సైన్స్ మ్యూజియం ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే, మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రాయోగిక నమూనాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా రిసోర్స్ పర్సన్ టీచర్లు విద్యార్థులకు వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ మ్యూజియం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథం మరింతగా పెంపొందించబడాలని ఉపాధ్యాయులను కోరారు. సైన్స్ మ్యూజియం ఖమ్మం జిల్లాలో విద్యా అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఖమ్మం కమిషనర్ ఆఫ్ సునీల్ దత్ , రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , మేయర్ శ్రీమతి నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార , 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత రవి మారుత్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు, శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రూబీ పంకజం, ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు శైలజాలక్ష్మి మ్మ, రాములు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బయోలాజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, రామారావు, ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు ఆదిత్య కుమార్, హనుమా, ఆదిశేషు, నవీన్ కుమార్, మనోరమ, జుబేదా, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరిక

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న అభివృద్ధి ఆకర్షితులై మణుగూరులో కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాలు 20 మంది వారి కుటుంబాలతో సహా శనివారం బీఆర్ఎస్ పార్టీని వీడీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి 12 టైర్ యూనియన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జీవి, టి శ్రీనివాస్, భాగం



రవి, మస్తాన్ వలీ, తాతా ప్రసాద్, వెంకటేశ్వర్లు, సూర్యం, వీరబాబు, నారాయణ, శేషయ్య, లక్ష్మయ్య, రామకృష్ణ, ఫజల్ హుస్సేన్, జగన్ మోహన్, సత్యనారాయణ, అఫ్సర్, ఆలీ, రవికుమార్, సంపత్, సతీష్ రెడ్డి, రాములు, రాజేష్, ముస్తఫా, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పాత టెండర్ విధానం అమలు చేయాలి

**- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నూతన టెండర్ విధానాన్ని రద్దుచేసి, పాత టెండర్ విధానాన్నే కొనసాగించాలని కోరుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వో టూ జీ ఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి. సంజీవరెడ్డి, సతీష్, సుధాకర్,



జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**



అశ్వాపురం మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా జయంతి వేడుకల ఉత్సవ కమిటీ, ఆహ్వాన కమిటీ లు ఏర్పాటు చేసారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు చుంచు రామమూర్తి, అధ్యక్షులు గద్దల రామకృష్ణ, కోశాధికారి గద్దల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొడారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భూక్యా చందులాల్, సహాయ కార్యదర్శి కాలవ శాంసన్, కార్యవర్గ సభ్యులు మేకల భాస్కర్, చుంచు ప్రవీణ్, శేఖర్, అశోక్ లను ఎన్నుకున్నారు. అలాగే ఆహ్వాన కమిటీ చైర్మన్ గా కూరపాటి చలపతి రావు, ఇసంపల్లి సురేష్, కార్యవర్గ సభ్యులు, చెట్టి సురేష్, జూపెల్లి ధ్రువ కుమార్, జూపెల్లి కిరణ్, గద్దల గౌతమ్, గద్దల భాను ప్రసాద్, షేక్ నయీమ్, తదితరులను ఎన్నుకున్నారు.

# తీరిన మంచినీటి గోస

**- ఆనందంలో గ్రామ ప్రజలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 11;**

వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని మామిళ్ళవాయి గ్రామంలో గ్రామ ప్రజల మంచినీటి కష్టాలు గట్టెక్కాయి. సర్పంచ్ మడకం మూలమ్మ ప్రత్యేక చొరవ తో తాగునీటి గోస తప్పింది. మామిళ్ళవాయి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా సుమారు 40 కుటుంబాల ప్రజలు సక్రమమైన నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం రావటంతో వీరి ఇబ్బంది మరింత పెరగటంతో వారి సమస్యను గ్రామ పంచాయతీ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి మంచినీటి పైప్ లైన్ లకు మరమత్తులు చేపించి రెండు గేట్ వాల్ లు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. తక్షణమే స్పందించిన




సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# ఈ నెల 13న రేణుక చౌదరి పర్యటనను విజయవంతం చేయాలి

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:**



మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లు ఈ నెల 13న భద్రాచలం, మణుగూరులో పర్యటినంచ నున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ లో కలిసిన ఐదు గ్రామ పంచాయితీలను తెలంగాణ లో విలీనం చేయాలని, ప్రజా సమస్యలపై తన గొంతుక వినిపించేందుకు విచ్చేయుచున్న ఖమ్మం ముద్దు బిడ్డ మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఎంపీ బలరాం నాయక్ పర్యటనను జయప్రదం చేయాలని గోపి కోరారు.

# ఆదివాసి గ్రామంలో గ్రామోత్సవం

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**

మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామం అయిన తిర్లపురంలో స్థానిక ఇ బయ్యారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ పాల్గొని స్థానిక గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను గిరిజనులకు వివరిస్తూ, తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు కల్పిస్తూ మంచి వాతావరణాన్ని కల్పించడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజలకు తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమనికి హాజరైన పిల్లలకు



పలకలు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలతో పాటు బిస్కెట్స్, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఆర్చరీలో మనోడి ప్రతిభ...

**- కాంస్య పతకం సాధించిన విక్రాంత్...**

**- అభినందించిన మంత్రి సీతక్క**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో మార్చి 26 నుండి 31 వరకు నిర్వహించిన ఎన్టీపీసీ చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ కిడ్స్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ (అండర్10, ఇండియన్ రౌండ్ విభాగం) లో లక్ష్మీదేవిపల్లికి చెందిన మేకల విక్రాంత్ ప్రతిభ చాటి, తృతీయ స్థానంతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క శుక్రవారం భద్రాచలం ఐటీడీఏలో విక్రాంత్‌ను అభినందించారు. అతి పిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పతకం సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో విక్రాంత్ అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.



క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విక్రాంత్ కు అవసరమైన ప్రోత్సాహక మరియు సహాయక చర్యలు ప్రభుత్వం తరపున అందిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... క్రీడల్లో రాణించాలంటే పట్టుదల, కఠోర శ్రమ అవసరమని, విక్రాంత్ మరిన్ని మెడల్స్ సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని దీవించారు. ఐటీడీఏ పీఓ రాహుల్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంతాల నుండి ఇలాంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం సంతోషకరమని, క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఐటీడీఏ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రాంత్ తల్లిదండ్రులు, కోచ్‌లు, ఇతర అధికారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# పాల్వంచలో రిచ్ మాక్స్ ఫిన్ వెస్ట్ కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ,పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11:**



పట్టణంలోని శాస్త్రి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిచ్ మాక్స్ ఫిన్ వెస్ట్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొత్వాల శ్రీనివాసరావును శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, సంస్థ నిర్వాహకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ని పట్టణ బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నేతలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పూలే చూపించిన మార్గంలో ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగ్ నాగేశ్వరరావు, బంటు ఐలయ్య, వీరన్న, ఓ డపల్లి భాస్కర్, ఎస్ కే జానీ, రాజారాం, శ్రీను పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

మహాత్మ జ్యోతిరావు పూలే 1999 జయంతి వేడుకలను ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి అధ్యక్షుడు రవితోపాటు బార్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ (1873) స్థాపన, కుల వివక్ష, అంటరానితనం, మహిళా విద్య, వితంతువుల పునర్వివాహం కోసం పూజ చేసిన పోరాటం చరిత్రలోనిలిచిపోయిందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలు న్యాయమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం దిశగా తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవి కుమార్



నాయక్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** భారతీయ సామాజిక సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివెరీ సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్ నాయక్ ఇల్లందు మండల నాయకులు డేరంగుల పోశం మాట్లాడుతూరెండు వందల సంవత్సరాల క్రితం మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనం నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావు పూలే పునాది వేశారని అన్నారు. నిమ్న కులాల ప్రజల హక్కుల కోసం పోరాడారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళావర్గాల అభ్యున్నతికోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఇల్లందు మండల నాయకులుమూడు హనుమా, పట్టణ మహిళ పట్టణ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పట్టణ యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కాసాని ప్రసాద్ యాదవ్, ఎస్.కె చాంద్ పాషా, నీలం రాజశేఖర్, ఇమ్రాన్ పట్టణ నాయకులు, నూతనకి వీరభద్రం,ఎస్.కె పాషా, వాసు ధనాల, బజారు సత్యనారాయణ, బోడ లోకియా తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థుల హాల్టికెట్లలో తప్పులు

## - సవరించాలంటూ ప్రిన్సిపల్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

## - నిర్లక్ష్యపు సమాధానంలో పాఠశాల ప్రిన్సిపాల్

**గుండాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

పదవ తరగతి విద్యార్థుల హాల్ టికెట్లలో తప్పులు దొరలగా గమనించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లగా సవరిస్తామని చెప్పి కాలం వెల్లబుచ్చుతున్న క్రమంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ను మరల అడగగా నిరక్ష ్యం సమాధానంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని ముత్తాపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలో 202526 విద్యాసంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన ముక్తి పణీత్రియ పదవతరగతి హాల్ టికెట్ తప్పులతడకగా ఉంది. తండ్రి పేరు ముక్తి సీతరాములు కాగా ముక్తి సీతరాముల అని పేరు వచ్చింది. అంతేకాకుండా మరో విద్యార్థిని ఎదర్లపల్లి స్మైలీ తన ఇంటి పేరు తప్పు పడగా ఈ విషయమై ఈ మధ్య గమనించిన తండ్రి పాఠశాలకు వచ్చి రిక్వెస్ట్ లెటర్ ఇచ్చినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. తిరిగి శనివారం పాఠశాలకు వచ్చి ప్రశ్నించగా ప్రిన్సిపాల్ విద్యార్థులు తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా నిర్లక్షపు సమాధానం చేస్తూ చేసేది ఏమిలేదని చేతులు ఎత్తిశారని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డుకు లెటర్ పెట్టకుండా ప్రిన్సిపాల్ కాలయాపన చేస్తున్నారని, మేము చేసేది ఏమి లేదని దురుసుగా సమాదానం చెప్తున్నారని అన్నారు. 10వ తరగతి రిజల్ట్ వచ్చాక మెమోలో కూడా తప్పుగా వస్తుందని విద్యార్థిని భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారుతుందని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాలలోనే మరో ఇద్దరు విద్యార్థినుల హాల్ టికెట్లలో తప్పులు దోర్లినాయని వారి భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని వెంటనే పాఠశాల ప్రిన్సిపాల్ తగు చర్యలు తీసుకొని తప్పుగా ఉన్న పేర్లను సరిచేయించాలని సీతారాములు పత్రికా విలేకరుల ముందు తన గోడు వెళ్ళబుచ్చారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ ను ఫోన్లో వివరణ కోరగా స్పందించలేదు.









# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రభాతవార్త ,పాల్వంచ టౌన్,మార్చి 11:** పట్టణంలోని ఒడ్డుగూడెంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాణి మిర్యాల మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ,విలువలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం జోన్ ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ "గ్రాడ్యుయేషన్ అనేది ముగింపు కాదు, కొత్త ప్రారంభం" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రతిరోజూ కొత్త విషయాలను నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యూకేజీ మరియు ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు,సర్టిఫికేట్లు అందజేశారు. ప్రైమరీ జోనల్ మాధవి, పీపీటీ జోనల్ జయశ్రీ, రాణి మిర్యాల విద్యార్థులకు అవార్డులు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,స్కిట్లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం,పీపీటీ ఇన్‌చార్జ్ బండారు శిరీష, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11:**



పేద, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు.మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం కేటీపీఎస్ బీసీ అసోసియేషన్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్వాల శ్రీనివాసరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బీసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమురవెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దేశంలో తొలి సంఘ సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారనే ఉద్దేశ్యంతో పూలే కృషి చేశారని తెలిపారు.తన సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్యాబ్యాసం అందించి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడం ద్వారా మహిళా విద్యకు శ్రీకారం చుట్టారని అన్నారు.పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీ వర్గాలు రాజకీయంగా గుర్తింపు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్షి ్మ, బీసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమురవెల్లి రవీందర్,కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న గౌడ్, కాపర్తి వెంకటాచారి,వుండేటి ఏసుపాదం,అలాగే బీసీ అసోసియేషన్ నాయకులు ఆడెపు రమాకాంత్,దొంతరబోయిన హరికృష్ణ, విండో బాబు,తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంగీలాల్ నాయక్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ శనివారం ప్రారంభించారు. మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయటం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, దుద్దుకూరి సుమంత్, వేల్పుల నరసింహారావు, కట్రం నరసింహారావు, ఆర్కే నాయుడు, లచ్చు నాయక్, సర్పంచ్ లు కోర్సా రమేష్ , బానోతు సుమలత, బోడ దుర్గా భీమారావు, నవీన్, అరుణ కుమారి, తాటి సువార్త, సంఘం లక్షి ్మ కుమారి, బానోతు ప్రసాద్, బానోత్ కృష్ణ, నాయకులు మాజీ ఎంపిపి బానోత్ లాలునాయక్, భీమారావు, మల్కం వీరభద్రం, ఉసికల వెంకటేశ్వర్లు, ముదిగొండ వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం



తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని మంగాపురం రామలయం సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తల్లాడ ఎస్సై ఎన్. వెంకటకృష్ణ, సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జొన్నలగడ్డ పరశురాం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పూలే జయంతి



తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం తల్లాడ సిపిఎం ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### తల్లాడ సర్పంచ్ పెరిక ఆధ్వర్యంలో...



మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన తల్లాడలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సర్పంచ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



నాగుపల్లి గ్రామంలో కేరళ మోడల్‌తో నిర్మిస్తున్న నూతనఅంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పరిశీలించారు, భవన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నేడు నియోజకవర్గం బిఎలఎలతో ఎమ్మెల్యే సమావేశం:అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నేడు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నుకోబడిన మన కాంగ్రెస్ పార్టీ 184 బూత్‌ల బూత్ లెవల్ ఏజెంట్‌లతో సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవిప్రసన్న, తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని కావున 5 మండల నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు పాల్గొనాలని కోరారు.

## పూలే 199వ జయంతి కార్యక్రమం

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతిని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలోస్థానిక హమాలి అడ్డావద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవితాన్ని గురించి మాట్లాడటం అంటే సమాజంలో నిర్లక్ష్యం చేయబడ్డ కులాలు, వర్గాలు తమ కర్తవ్య నిర్వహణకు పునరంకితం కావటమేనని అన్నారు. పూలే ఆశయాలని కలల్ని సాకారం చేయడమే నేటి తరం మీదున్న బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, కోదూరి కృష్ణ, రమేష్, నరసింహారావు, రాఘవయ్య, రాము దారా శేఖర్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు మాస్ లైన్ పార్టీలో చేరిక

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



దమ్మపేటలో పలు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీలో శనివారం చేరారు. దమ్మపేట మార్కెట్ బజార్ నుండి కుప్పాల నాగరాజు, కుప్పాల రాంబాబు, కుప్పాల లక్ష్మణ్, కుప్పాల భీమయ్య, ఎస్.కె సైదులు వీరితోపాటు 20 కుటుంబాల వారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగాపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరారని అన్నారు. మే 11వ తేదీన ఇల్లందు పట్టణంలో వేలాది మంది రైతుల తోటి భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఈ మహాసభలకు మండలం నుండి వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోడెం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, కాక వెంకటేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో పూలే జయంతి వేడుక



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలనుశనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంతకుమార్ మార్గ దర్శకత్వం లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక బృందం మహాత్మ జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రముఖ సంఘ సంస్కర్త, విద్యా రంగ విప్లవ కారుడు, బడుగు బహీనవర్గాలకు ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే అని అన్నారు. ఆయన కుల నిర్మూలన, స్త్రీ విద్య, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎనఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి ఝాన్సీ రాణి, స్రవంతి, శ్రీజన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో చలివేంద్రం ఏర్పాటు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో శనివారం చలివేంద్రంను ఏర్పాటు చేసిప్రారంభించారు. పంచాయతీ సర్పంచ్ కొర్స రాజు ఆధ్వర్యంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గాను ఈ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారం జగదీశ్వరరావు, గ్రామ పెద్దలు, పంచాయతీ సెక్రటరీ సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పొంగులేటిని కలిసిన సేవాదళ్ నాయకులు

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



రాష్ట్ర గ హనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ నాయకులు కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలుసుకొని శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో నియోజకవర్గ నాయకులు ఎండి ఫజల్ బక్షి, కీసరి కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోతి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పూలే జయంతి

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె షకీర్, అంకోలు వెంకటేశ్వరరావు, దేవరకొండ త్రినాథ్, కైలా శ్రీరాములు, మైనం రామకృష్ణ, తెలుగు పండిట్ దుర్గారావు, రిటైర్డ్ ఉద్యోగ అధ్యక్షులు రాజేంద్ర కుమార్, లక్ష్మీ గౌడ్, మోర్ల వెంకన్న, పగిడిలక్షణరావు, వీరంకి దుర్గారావు, ఆరేపల్లి వేణు, తాళం సూరిబాబు, కిలారి మార్కండేశ్వర, వెంకటేశ్వరరావు, బూసి పాండు, హనుమంతరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే సామాజిక విప్లవ కారుడు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతి రావు పూలే చేసిన సేవలు భారత సమాజాన్ని మార్పు వైపు నడిపించాయి అని, అందుకే ఆయనను "సామాజిక విప్లవకారుడు"గా పేరొందారని సీఐటీయూ జిల్లా నాయకులు పిట్టల అర్జున్ అన్నారు. పూలే జయంతి ని పురస్కరించుకొని శనివారం అశ్వారావుపేట లోని మూడు రోడ్ల ప్రధాన కూడలిలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచే దిశ గా ఉద్యమాలు ను నిర్మించిన దిశాలి మహాత్మ పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మురహరి రఘు, హమాలి నాయకులు హనుమంతరావు,రాంబాబు పాల్గొన్నారు.

## తాండ్రకు జలగం ప్రసాద్ పరామర్శ



దమ్మపేట రూరల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

మల్కారం గ్రామానికి చెందిన తాండ్ర మహేశ్వరావు తండ్రి రామారావు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జలగం ప్రసాద్ శనివారం మల్కారం గ్రామములోని మహేశ్వరావును పరామర్శించారు. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ పరిచారు. కార్యక్రమంలో అత్యం వెంకటేశ్వరరావు, రూప్ సింగ్, శ్రీరాముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలరావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

## సిపిఐ జిల్లా నేతజమ్ముల జితేందర్ రెడ్డి

కారేపల్లి : ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సింగరేణిమండలం మాదారం గ్రామం చెందిన సిపిఐ నాయకులు పాపినేని గోపాలరావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఒక యువకమ్యూనిస్టుని కోల్పోవడం బాధాకరమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జిమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు . ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున పాపిని గోపాల్ రావు మృతి చెందగా భౌతిక కాయాన్ని జిల్లా నాయకులు సందర్శించి పార్టీ అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు . నిబద్ధతగల కార్యకర్తని క్రమశిక్షణ కలిగి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని ఆయన కొనియాడారు. అతి చిన్న వయసులోనే మరణించడం బాధాకరమైన విషయం అన్నారు. మూడవ తరం కమ్యూనిస్టు నాయకుడు గోపాలరావు అని ఆయన అన్నారు.గోపాల్ రావు తాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పాపినేని వెంకయ్య ఆయన తండ్రి సోదరుడైన పాపినేని సత్యనారాయణ పార్టీ మండల కార్యదర్శిగా కొనసాగుతూ మూడు తరాలు ఎర్రజెండా వదలకుండా పనిచేయటం యావత్ పార్టీ శ్రేణులకు ఆదర్శమన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన పార్టీ శత వసంతాల ముగింపు సభకు పార్టీ శ్రేణులను తరలించడంలో గోపాలరావు పాత్ర మరువలేనిదని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా నియోజకవర్గ బాధ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరిలతా దేవి పోటు కళావతి కారేపల్లి మండల నిర్మాణ బాధ్యులు రావి శివరామకృష్ణ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య మాదారం గ్రామ శాఖ నాయకులు బట్టు సంగయ్య పోతన బోయిన సహదేవ్ రవి లక్ష్మీ మ్నారాయణ అమీర్ జానీ రాయల రామారావు గోవింద్ అజ్మీర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వైరా టౌన్ ఏప్రిల్ 11 (ప్రభాతవార్త)



వైరా పట్టణ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ విద్యా సంస్థ భవన నిర్మాణ పురోగతిని ఆయన అధికారులతో కలిసి సమీక్షి ంచారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 4 జూనియర్ హాస్టల్ బ్లాకులు, 9 సీనియర్ హాస్టల్ బ్లాకుల పనులను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థుల డైనింగ్ హాల్ కిచెన్ రూమ్ స్టోర్ రూమ్ పరిశీలించి. బియ్యం మరియు పప్పు దినుసులు కూరగాయలు పరిశీలించి నాణ్యత లేవని తాసిల్దార్ మరియు ప్రిన్సిపాల్ మమత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు తినే ఆహార పదార్థాలు నాణ్యత లోపం ఉంటే కాంట్రాక్టర్ను ఉపేక్షి ంచేది లేదని అతని తొలగించి వేరొకరికి ఇవ్వాలని తహసిల్దార్ని ఆదేశించారు.

# రైల్వే లైన్ నిలిపివేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి విన్నవించిన రైతులు

**రైల్వే లైన్ వలన విలువైన భూములను కోల్పోతాం.....**

**జీవనాధారం కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు**

**రైతుల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గరిడేపల్లి,మహ బూబాద్ జిల్లా డోర్నకల్ మండలం అమ్మ పాలెం,బంజారా గ్రామాల మీదగా నూత నంగా ఏర్పాటు చేయనున్న ఆర్ఓఆర్ రై ల్వే లైన్ నిలిపివేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని రైతులు హైదరాబా ద్ లో శనివారం కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా వారు రైల్వే లైన్ ఏర్పాటు వ లన తమ విలువైన భూములను కోల్పో యే అవకాశం ఉందని, భూములు కోల్పో తే తమ జీవనాధారం కష్టతరంగా మారు తుందని విన్నవించారు.ఇప్పటికే ఉన్న రైల్వే లైను పక్కనే నూతన ఆర్ ఓ ఆర్ లైన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాల ని మంత్రిని కోరారు.రైతుల వినతిపై మం త్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు బానో త్ మత్రు నాయక్, గుగులోత్ గోపి,లక్ష్ మ్రణ్ జర్పుల ప్రేమ్,రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# ఫలించిన చర్చలు యధావిధిగా సంత కొనసాగింపు

కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి వెంకటేశ్వర దేవాలయ పరిధిలో ఆదివారం సంత యధావిధిగా. కొనసాగుతుందని దేవాలయ శాఖ అధికారులతో జరిగిన చర్చలు ఫలించాలని ఆదివారం యధావిధిగా సంత కొనసాగుతుందని కారేపల్లి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ తెలిపారు. వెంకటేశ్వర దేవాలయ పరిధిలో జరగనున్న వారాంతపు సంత యథావిధిగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. సంత నిర్వహణపై ఇటీవల నెలకొన్న సందిగ్ధతకు గ్రామపంచాయతీతో శనివారం జరిగిన చర్చలు సఫలమవడంతో సంత కొనసాగింపుకు మార్గం సుగమమైంది.గ్రామస్తుల సహకారంతో పంచాయతీ పాలకవర్గం, ఎండోమెంట్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చలు జరిపిన అనంతరం సంతను యధావిధిగా నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వ్యాపారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి వారం మాదిరిగానే రేపటి సంత సజావుగా కొనసాగుతుందని తెలిపారు.






# కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే

## పూలే 199వ జయంతి కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్

కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 199వ, జయంతి సందర్భంగా శనివారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పి



ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యంతో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడిన యోధుడు పూలే అనే పేర్కొన్నారు.స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు.ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీ మ్నారాయణ, బాదావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు లో హైమాస్ట్ లైట్లు మంజూరు

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెల్పిన సర్పంచ్ లలిత

కారేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామపంచాయతీకి వైరా ఎమ్మెల్యే హైమాస్ట్ లైటు మంజూరు చేసినట్లు సర్పంచ్ మాలోతు లలిత బావుసింగ్ తెలిపారు. శనివారం లైట్ ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ లలిత బావుసింగ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మార్గదర్శకంలో అభివృద్ధి పనులు చేపట్టటం జరుగుతుందన్నారు. అభివృద్ధిని నిధుల వెసులుబాటు అనుసరించి ప్రాధాన్యత క్రమంలో చేయటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి స్వాతి, వార్డ్ సభ్యుడు హరి, పార్టీ నరసయ్య,బావుసింగ్, స్వామి, పాల్గొన్నారు.






## నవభారత దీప్తి మహాత్మ జ్యోతిబాపూలే..

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్...**

సత్తుపల్లి ఏప్రిల్ 11 ప్రభావార్త

మహాత్మ జ్యోతిబాపూలే 200 వజయంతినిపురుష్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి మెయిన్ రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద జయంతి ఉత్సవాల్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాష, కౌన్సిలర్ తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే కి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాల ధారణ చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ నైతిక ధైర్యం నిరంతర సత్య అన్వేషణ సామాజిక శ్రేయస్ పట్ల అచంచలమైన అంకితభావం గల బోసిన ఉదాత జీవితం ఆయనది అని అన్నారు. నివాళులర్పించిన వారిలో.. మున్సిపల్ చైర్మన్ రెహానాకమల్ పాషా, మార్కెట్ కమిటీ చెర్మన్ దొమ్మ ఆనంద్ బాబు,కాంగ్రెస్ నాయకులు చల్లరి వెంకటేశ్వరరావు,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు అమర్ల పూడి శరత్, సింగరేణి మేనేజర్ బుడుగు రామకృష్ణ, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,గ్రాండ్ మోలాలి ,అకీమ్ ,వీరివాడు అపర్ణ నాగభూషణం, శరత్ ,తోట సుజాల రాణి, నసీమాషరీఫ్, ఉప్పు నాగమణి హనుమంతరావు, జొన్నలగడ్డ శ్రీను,కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు కోట సత్యనారాయణ, జనసేన నాయకులు అప్పారావు, రజక సంఘం



పట్టణఅధ్యక్షులు వీరువాడ నాగభూషణం,ఆర్టీసీ యూనియన్ నాయకులు దొరబాబు, గెడ్డం శ్రీను, మాల మహానాడు నాయకులు మల్లికార్జున్, బీసీ డాక్టర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ పెద్దిరాజు, జాగృతి నాయకులు సాగర్, కార్ ట్రావెల్స్ నాయకులు కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్ రావు,బీసీ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు గంగాధర్ సతీష్, బీసీ ప్రింట్ మీడియా నాయకులు శ్రీకాంత్, లక్ష్మణరావు, బీసీ సంఘం నాయకులు దుస్సా వెంకటేశ్వర్లుసోషల్ మీడియా జిల్లా ఇంచార్జి మరీదు ప్రసాద్, యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షులు కోమటి తిరుమలరావు, మహిళా సంఘం సత్తుపల్లి మండల అధక్షరాలు నూతల కంటి మోనిక,తో పాటుగా పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాల తొలి తరం గొంతుక జ్యోతిబాపూలే...

**- సత్తుపల్లి డిపోలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు..**

సత్తుపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

సామాజిక ఉద్యమాల తొలితరం గొంతుక జ్యోతిబాపూలే అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ మ్మనారాయణ అన్నారు. శనివారం సత్తుపల్లి డిపోలో జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పాటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల చైతన్యానికి ప్రతీక, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడుజ్యోతిబాపూలే అని డి ఎం కొనియాడారు. గొప్ప



విద్యావేత్త, సంఘసంస్కర్త మహిళలకు విద్యను అందించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను డిపో మేనేజర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, పద్మావతి, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఎం వి కుమార్, జగన్నాథం, ఎర్నింగ్ సెక్షన్ బిసి విక్కీ, టైర్ ఎడిసి రమేష్, స్టేషన్ మేనేజర్ ఆనందం, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియాలో ఘనంగా మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు...

**- హాజరైన సింగరేణి జిఎం...**

సత్తుపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

సామాజిక విప్లవకారుడు, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు సత్తుపల్లి సింగరేణి ఏరియాలోఘనంగానిర్వహించబడ్డాయి. శనివారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, సింగరేణి బిసి ఓబిసివెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కార్మికులుహాజరైనివాళులర్పించారు.జీఎం కార్యాలయం లో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం, ముఖ్యంగా అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం ఫూలే చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, బి.సి. లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, వివిధ బి.సి. అసోసియేషన్ సభ్యులు, యూనియన్డెలిగేట్లుఅధికారులు పాల్గొన్నారు.వివిధ విభాగాల్లో వేడుకలు:సింగరేణి ఏరియాలోని వివిధ విభాగాల్లోజే వి ఆర్ ఓ సి టుగనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.కిష్టారం ఓసి టు గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్




ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ ఆధ్వర్యంలోనివాళులర్పించారు.జే వి ఆర్ సి హెచ్ పి వద్ద హెచ్.ఓ.డి కె. సోమశేఖర రావు ఆధ్వర్యంలో కార్యక్రమంనిర్వహించబడింది. జేవిఆర్ డిస్పెన్సరీ లో డిప్యూటీ సి.ఎం.ఓడాక్టర్ నరసింహారావు అధ్యక్షతన ఫూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. జ్యోతిబా ఫూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు టియుసిఐ మద్దతు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:

సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ సంస్థలో ఆర్టిజన్లు గా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమ్మెకు టియుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులపురం గోపాలరావు సంపూర్ణ మద్దతు తెలిపారు. సమ్మెకు సంఘీభావంగా వెళుతున్న ఆర్టిజన్లను శనివారం సాయిబాబా ఆలయం వద్ద జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న కార్మికులను టీయుసీఐ నేత గోపాలరావు కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న ఆర్టిజన్ కార్మికులను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కేసీఆర్



అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్టిజన్లుగా గుర్తించారన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా బెనిఫిట్స్, సౌకర్యాలు ఆర్టిజన్లకు కల్పించలేదన్నారు. ఉద్యోగ భద్రత, మెడికల్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్దు, ఆర్టిజన్ కార్మికులు ఫిరోజ్ శంషాబాద్, చంద్రు, రియాజ్, వెంకటయ్య, రమేష్, లక్ష్మీ మ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు మూడో రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం.

*"చలో కేటీపీఎస్"తో కార్మికుల పోరాటం ముదురుతోంది. సమాన హక్కుల కోసం ఆర్టిజన్ల గళం.. సమ్మె కొనసాగింపు.1500 మందికి పైగా విధులకు గైర్హాజరు.. కేటీపీఎస్‌లో ఉద్రిక్తత.పాత నిబంధనలపై ఆర్టిజన్ల ఆగ్రహం.. ఆందోళన తీవ్రం. కార్మికుల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు వెల్లువ.అణచివేతపై నిప్పులు చెరిగిన నాయకులు.. ప్రభుత్వం స్పందించాలి.చర్చలు జరపాలి లేకపోతే పోరాటం ఉధృతం హెచ్చరిఆర్టిజన్ వర్కర్స్ యునైటెడ్.. హక్కుల కోసం ఐక్య పోరాటంకేటీపీఎస్ వద్ద కార్మికుల నిరసన.. సమస్యలు పరిష్కారం వరకు వెనక్కి తగ్గం.*

ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11:



సమాన హక్కుల సాధన కోసం ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుని మరింత ఉధృతమైంది.కేటీపీఎస్ వద్ద కార్మికులు విధులను బహిష్కరించి ఆందోళన కొనసాగిస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌కో ఆర్టిజన్లు కూడా "చలో కేటీపీఎస్" పిలుపుతో పెద్దఎత్తున తరలివస్తున్నారు.బుధవారం ప్రారంభమైన ఈ సమ్మెలో భాగంగా కేటీపీఎస్ ఆస్పత్రి ప్రాంగణంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.జేఏసీ సంఘాలు సమ్మెకు మద్దతు తెలుపుతూ పాల్గొంటున్నాయి.ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న తమను ఆర్టిజన్లుగా గుర్తించినప్పటికీ, పాత నిబంధనల పేరుతో అన్యాయం జరుగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సంస్థల్లో సుమారు 23,600 మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారని,పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతో సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు.

### - 1500 మందికి పైగా విధులకు గైర్హాజరు:

కటీపీఎస్ 5, 6, 7 దశల్లో పనిచేస్తున్న సుమారు 2200 మంది ఆర్టిజన్లలో దాదాపు 1500 మంది విధులకు గైర్హాజరైనట్లు సమాచారం. రెండు షిఫ్ట్‌లలో భారీగా కార్మికులు పనులను బహిష్కరించారు. అయితే విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, విధులకు హాజరుకాని వారిపై చర్యలు యాజమాన్యం పరిధిలో ఉంటాయని అధికారులు ఎ. ప్రభాకర్ రావు, సూర్యనారాయణ తెలిపారు.

### - "చలో కేటీపీఎస్"తో ఆందోళనకు మద్దతు పెరుగుతోంది:

ట్రాన్స్‌కో జనరల్ డ్యూటీస్ ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం "చలో కేటీపీఎస్" పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా ముందుకు వస్తూ"ఆర్టిజన్ వర్కర్స్ యునైటెడ్" పేరిట ఉద్యమాన్ని మరింత బలపరుస్తున్నారు. సరైన గుర్తింపు, వేతనాలు, పదోన్నతుల విషయంలో అన్యాయం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

### - అణచివేత ధోరణిపై ఆగ్రహం:

ఇదిలా ఉండగా, ప్రభుత్వ తీరుపై నాయకులు తీవ్రంగా స్పందించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను పోలీస్ బలగాలతో చుట్టుముట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి భయభ్రాంతులకు గురిచేయడం సరైన విధానం కాదని విమర్శించారు.కార్మిక నాయకులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.మొత్తంగా ఆర్టిజన్ కార్మికుల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ,ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్న పరిస్థితి నెలకొంది.



# పదేళ్ల తరువాత నేలకొండపల్లి హాస్పిటల్లో సిజేరియన్ డెలివరీ

**హాస్పిటల్ లో సౌకర్యాలు కల్పన అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఏర్పాట్లు**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

దాదాపు పదేళ్ల తరువాత నేలకొండపల్లి లోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సిజేరియన్ డెలివరీ చేశారు. గత కొంత కాలంగా హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు లేకపోవటంతో సిజేరియన్ డెలివరీలు చేపట్టలేదు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ప్రత్యేక చొరవ తీసుకుని



కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ గదిలో అధునిక వసతులకు నిధులు మంజూరు చేయించారు. అంతే కాకుండా పలుమార్లు పర్యటించి ప్రత్యేక శ్రద్ధ తో పనులు చేయించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సౌకర్యాలు కల్పించారు. శనివారం డాక్టర్ మంగళ, డాక్టర్ కె.రాజేష్ లు సిజేరియన్ డెలివరీ చేశారు. దానావాయిగూడెంకు చెందిన చందనకు ఒలిగో హైడ్రామ్నియోస్ బిడ్డ మెడకు నాడి చుట్టుకుని ప్రసవం ఇబ్బంది కలిగింది. దీంతో సిజేరియన్ డెలివరీ చేశారు. స్పైనల్ అనస్తీషియా కింద ఎలక్టివ్ ఎల్ఎస్సీఎస్ తో పాటు బీటీ చేశారు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారిణి డాక్టర్.మంగళ తెలిపారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ కవిత, ప్రశాంతి లు సిజేరియన్ కు సహకరించారు. పదేళ్ల తరువాత సీహెచ్ సి లో సిజేరియన్ డెలివరీ చేశారు. ఇప్పటి నుంచి ఇక్కడి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సిజేరియన్ డెలివరీలు చేసేందుకు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు.

# ఎటువంటి ఆంక్షలు లేకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల నుంచి ప్రభుత్వం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మోటాపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందని విమర్శించారు. రైతుల పప్రభుత్వానికి ప్రేమ లేదని అన్నారు. మరిన్ని మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. యాసంగి బోనస్ తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవి కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోబోయిన గోవిందరావు, బాజా రామ కృష్ణ, నాయకులు కట్టా అప్పారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్య నారాయణ, మూడు రమేష్, బానోతు శ్రీనివాసరావు, రైతులు ఏలూరు రామారావు, చావా హరి, బాగా మురళి, భాష నెహ్రూ, వెంకన్న పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటం కు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, విహెచ్ పిఎస్ ల నాయకులు పగిడి కత్తుల ఈదయ్య, కాసాని నాగేశ్వరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల ఆంజనీ, షేక్. సుభాన్ మియా, పగిడికత్తుల నాగేశ్వరావు, చావా కిరణ్, పాగర్తి సుధాకర్, కట్టెకోల వెంకటేశ్వర్లు, దివ్వెల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, భైరవుని పల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఆ గ్రామ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# మత్స్యరైతులకు ముగిసిన శిక్షణ

*కూసుమంచి, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :*

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు" అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణకార్యక్రమం 3వ రోజు శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, జగిత్యాల, వనపర్తి, కరీంనగర్, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనారు. శనివారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంచరీన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫిషరీస్ హెడ్ డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానమనే ఈ అధునాతన చేపల సాగు విధానం ద్వారా మన తెలంగాణ మత్స్య రైతులు మరింత లాభాలు ఆర్జించగలరని తెలిపారు. నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ ను గూర్చి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ చేపల సాగు విధానంలో ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. కుమారి బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ సిస్టంలో సాధారణంగా వచ్చే వ్యాధులను గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు వివరించారు. ఖమ్మం జిల్లాలోని చేగుమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, ఖమ్మం జిల్లా, మంగళగూడెంలో గల రిషిక్ రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం (ఆర్ఏఎస్) ను మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ చేపల సాగు విధానంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి మత్స్య రైతులకు, మత్స్యకారులకు వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్య రైతులకు, మత్స్యకారులకు అందజేశారు. కార్యక్రమంలో మత్స్య శాస్త్రవేత్త బానోతు రవీందర్, కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) మొదలగువారు పాల్గొన్నారు.






# భలే మజా..ఐస్ ఆపిల్స్

**ఎండ తీవ్రతకు వేడిని తగ్గించే చల్లటి ముంజలు.**

**వేసవి తాపానికి ఉపశమనం.**

**ఆరోగ్య ప్రయోజనాలు చాలా మేలు..ఈ ముంజలు.**

*ఏన్కూరు,ఏప్రిల్ 11, ప్రభాత వార్త :*

ముంజులు వీటిని ఐస్ ఆపిల్ అని కూడా అంటారు.ఇది వేసవి కాలములో లభించే ఒక పండు..దీనిని వేసవి సూపర్ ఫుడ్ అని కూడా అంటారు.ఈ తా టి ముంజలు బయట నుండి కొబ్బరిలా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనం కారంగా ఉంటాయి.తాటి ముంజలు వేసవిలో దొరి కే అత్యంత ఆరోగ్యకరమైనవి.చలువు చేసేతా టి ముంజలు.వీటిలో నీటి శా తం ఎక్కువ..విటమిన్లు తాటి ముంజలో పుష్కలంగా లభిస్తాయి.(ఏ.బి.సి) మరియు ఖనిజాలు..కాల్షియం..పొటాషియం. .జింకు..సమృద్ధిగా కలిగి ఉం టాయి.ఇవి చిన్నపిల్లల నుంచి మొదలు కుంటే..పెద్దవారి వరకు శరీరానికి చ ల్లదనాన్ని..శక్తిని అందిస్తాయి.డిహైడ్రేషన్ ను త గ్గిచడం నుండి ఉపశమనం కలిగించడంలో ఇవి సహాయ పడతాయి.తాటి ముంజల సీజన్ వచ్చేసింది.స మ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు..తెల్లటి తాటి ముంజలు..ముత్యపు చిప్పలా మెరిసిపోతూ నోరూరిస్తాయి.చూడడానికి జెల్లీలా..పట్టుకుంటే జారిపోయేం త మృదువుగా ఉంటాయి.తీయగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే.. వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది.ఎండా కాలంలో స్వచ్ఛమైన పండు ఏ దైనా ఉందా అంటే..తాటి ముంజలే..అని అంటుంటారు.తాటి ముంజలకు అంతర్జాతీయంగానూ పేరు ఉంది.ఐస్ ఆపిల్స్ గా పిలుస్తారు.తాటి ముంజల తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..తాటికల్లు తెలియని వారు ఉండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నా రు.ఇదో రకరకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా ప్రయోజనం ఉందని వైద్యులు తెలిపారు.తాటికల్లులో ఖనిజ లవణాలు..విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి.ఇవన్నీ శరీరానికి రోగనిరోధిక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛ మైన తాటికల్లు తాగితే..ఆరోగ్యానికి ఎంతో మేలు అని పెద్దలు చెబుతుంటారు.తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజలు సీజన్ వచ్చేసింది.సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు..తెల్ల తెల్లని తాటి ముం జలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి.నిజం చెప్పా లంటే కల్తీ లేనివి..స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే..అది తాటి ముం జలే అని చెప్పొచ్చు.అందుకే తాటి ముంజలకు అంతర్జాతీయంగాను పేరు ఉంది.ఐస్ ఆపిల్స్ గా పిలుస్తారు.తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజ నాలు ఎన్నో..తాటి ముంజల్లో విటమిన్స్ ఏ..విటమిన్ కే..వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీ హైడ్రేషన్ గురవుతుంది.అలాంటి పరిస్థితుల్లో తాటి ముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి.డీహైడ్రేషన్..హిట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటిముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు.దీనిని తినడం వలన శరీరం చల్లబడుతుంది..మీరోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.స్థూల కా యంతో బాధపడేవారు తాటి ముంజలను తినాలి.ఈ పండులో క్యాలరీ కం టెంట్ చాలా తక్కువ.తాటిముంజలు తినడం వలన ఎక్కువసేపు ఆకలి వే యదు..ఎందుకంటే అందులో నీరు ఎక్కువగా ఉంటుంది.పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావంతంగా పనిచేస్తాయి..పొట్టను చల్లబరచడంలో చా లా మేలు చేస్తుంది.ఇది జీర్ణ ఎంజైములను పెంచడం ద్వారా ఎసిడిటీ సమ స్యను దూరం చేయడంలో సహాయపడుతుంది.వేసవిలో తాటి ముంజలు శరీరానికి కావలసిన చక్కెర..ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్స్ బి..ఐరన్..కాల్షియం శరీరానికి చా లా అవసరం.దాంతో రక్తపోటు అదుపులో ఉండి..గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి.తాటి ముంజలు తినడం వలన చెడు కొలెస్ట్రాల్ పోయి..మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతాయి..వేసవిలో అలా కాసేపు బయటకు వెళ్లేస్తేనే అలిసి పోతాం కదా! అంతే కాదు..విపరీతమైన చెమట కూడా పట్టేస్తుంది.ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది.ఈ క్రమములో శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించి..అలసట నుంచి ఉపశమనం పొందడానికి సులువైన మార్గం తాటి ముంజలను తినడం.పొట్టు తీయకుండా తినాలి. చాలామంది ముంజల పైన పొట్టు లాగా ఉండే పై పొర తీసేసి తింటారు.కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి.అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అవి చాలా అవసరం.అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది.కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరో గ్యానికి మంచిది.

# అభివృద్ధే మా అజెండా..

**రాజకీయాలకు తావులేదు**

**మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం**

**పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాంలబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణంవరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యమే లక్ష ్యం..గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిరక్ష ్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. లబ్ధిదారులకు బాసఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి ్మ చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో సత్తుపల్లి మున్సిపాలిటీ

**ప్రజలకు...పారదర్శక పాలన**

**కులమతాలకతీతంగాఅభివృద్ధి**

**పరుగులు తీస్తున్న ప్రజాహితపనులు**

**సత్తుపల్లి నగర పాలనలో "రెహనాకమల్ పాషా" మార్క్**



**సత్తుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

నూతన పాలకమండలి సమర్థవంత పాలనలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పదం వైపు వడివడిగా అడుగులు వేస్తున్నది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన క్రమంలో చైర్ పర్సన్ గా ఎండి రెహనా కమల పాష ఎంపిక అవటం జరిగింది. రాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల అండదండలతో నగర పాలన ఊపందుకుంది.మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు పాలకమండలి రథసారథి చైర్పర్సన్ ఎండి రెహనా కమల్ పాషా ప్రభాతవార్తకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తమ భవిష్యత్తు కార్యాచరణను వెల్లడించారు. చైర్మన్ పీఠం అధిరోహించిన దగ్గర్నుంచి 24 గంటలు ప్రజల మధ్య,ప్రజలకుఅందుబాటులో ఉంటూ, కులమతాలకు అతీతంగా, పారదర్శక పాలన అందిస్తూ, నగర పాలనలో పరుగులు తీస్తున్న ప్రజాహిత పనులలో రెహనా కమల్ పాషా మార్క్ కనిపిస్తుంది.జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరుపొందిన నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు పేరును మున్సిపాలిటీకి నామకరణం చేయడం జరిగింది అని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం సత్తుపల్లి మున్సిపాలిటీకి 396 ఇల్లు మంజూరు చేయగా వాటిలో 80!! నిర్మాణాలు పూర్తయ్యాయని, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా వీటన్నిటికీ మంచినీటి కనెక్షన్ అందిస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలిపోయిన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లుఅందిస్తామని, ఇళ్ల స్థలాలు లేనటువంటి పేదలకు కూడా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దంపతుల సూచన మేరకు ప్రభుత్వ స్థలాలు సేకరించి భవిష్యత్తులో అందించనున్నట్లు చైర్ పర్సన్ రెహనా కమలపాషా తెలిపారు. మున్సిపాలిటీలోని దీర్ఘకాలికంగా మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్న అన్నివీధుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించటమే ధ్యేయంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా చైర్ పర్సన్ రెహనా కమల్ పాష అన్నారు. వేసవికాలం దృష్ట్యా మున్సిపాలిటీలోని కార్మికులకు, శానిటేషన్ సిబ్బందికి వర్షాకాలం వచ్చేంతవరకు రాగి జావా కల్పించామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు అన్ని శుభ్రం చేయించామని, అదనంగా డ్రైవర్లను ఏర్పాటు చేయ తలపెట్టామని తెలిపారు. మున్సిపాలిటీలో తగినంత మంది శానిటేషన్ కార్మికులు లేకపోవటం వల్ల అదనంగా కార్మికుల పెంపుదలకు ప్రతిపాదనలు చేయటం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. పట్టణ శివారులో ఉన్న జలగం వెంగళరావు పార్క్ సుందరంగా తీర్చి దిద్ది ప్రజలకు ఉపయోగపడేలా తీసుకొస్తామని అన్నారు.సింగరేణి నుండి డిఎంఎఫ్టీ, సిఎస్ఆర్ నిధులు , టి యు ఎఫ్ ఐ డి సి నిధులుకోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద దంపతుల అండదండలతో జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమలపాషా అన్నారు. మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్స్, నిర్మాణాలకు ఇప్పటికే 7 కోట్ల రూపాయల విలువైన పనులకు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు.రింగ్ సెంటర్ నుంచి రేజర్ల రోడ్డు వరకు డివైడర్...సత్తుపల్లి మున్సిపాలిటీలోని ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని రింగ్ సెంటర్ నుండి రేజర్ల వైపు వెళ్లే రహదారికి డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ చేయడం వల్ల ఈ రహదారి వైపు వాహన ప్రమాదాలు నివారించడానికి వీలు పడుతుందని చైర్పర్సన్ తెలిపారు. అలాగే అదనంగాషాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయటం జరుగుతుందని దీని ద్వారా మున్సిపాలిటీకి అదనపు ఆదాయం రాబట్టుకోవటానికి వీలు పడుతుందని చైర్పర్సన్ రెహనా కమల్ పాష అన్నారు.



## ఆర్‌సీఓఏ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**పాల్గొన్న ఏరియా జీఎం షాలేం రాజు**

**రుద్రంపూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో శనివారం రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ సభను ప్రారంభించారు. పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు, విద్యా విస్తరణకు చేసిన సేవలు అపారమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అదనపు మేనేజర్ బి. అనంత రామయ్య (బిసి !! ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్), ఎస్. షకినాల సమ్మయ్య, వి. మల్లికార్జున రావు (బ్రాంచ్ సెక్రటరీ, ఏఐటీయూసీ), ఎం.డి. రజాక్(వైస్ ప్రెసిడెంట్, ఇంటూసీ), ఎ. ఉపేందర్ బాబు (జనరల్ సెక్రటరీ) పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం

**వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి, రోజువారీ ఆదాయం, మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, వణుకుడు, ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సిలింగ్ విధానాలు, చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు.ఇదే సందర్భంగా"డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు, శిల్డులను అందజేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి, ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.